RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష

# ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
PRAJA GONTHUKA NEWS

విలేకరులు కావలెను

తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న ప్రత్యక్ష ప్రజా గొంతుక (RNI:TGTEL/25/A1032) తెలుగు దినపత్రిక మరియు ప్రజా గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.

Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ ఆంధ్రప్రదేశ్ సంపుటి: 01 సంచిక: 120 పేజీలు: 08 మంగళవారం14అక్టోబర్2025



## చోరీ ఓట్లతో గెలిచేందుకు

## కాంగ్రెస్ ప్రయత్నం

### ఒక్కో బూత్‌లో 50 దొంగ ఓట్లు


ప్రజా గొంతుక డెస్క్ ఒక్కో బూత్‌లో 50 ఓట్లు దొంగ ఓట్లు ఉన్నట్లు అనుమానం ఉందని తెలిపారు. ఈ సమాచారం ఆయన సొంత దృష్టికి వచ్చినట్టు, నియోజకవర్గంలో తీవ్రమైన ఎన్నికల అవినీతి పరిస్థితులు ఉన్నాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వ్యాఖ్యానించారు.అంతేకాకుండా.. గత ఎన్నికల్లో కొన్ని కాంగ్రెస్ నాయకులు కొవ్వూరు కార్తీక్, దీపక్ శర్మ, మాధురి వంటి వ్యక్తులకు సాధారణంగా కేటాయించని ఓట్లు చేర్పించి ఫోటో, చిరునామాలు మార్చి దొంగ ఓట్లు నమోదు చేసినారని తెలిపారు. సుమారు 2 వేల దొంగ ఓట్లు తమ దృష్టికి వచ్చాయని, మరో పరిశీలనలో 14-15 వేల ఓట్లు అనుమానాస్పదంగా ఉన్నట్లు గుర్తించబడిందని చెప్పారు

## బీసీ రిజర్వేషన్‌లపై త్వరలో సుప్రీంకోర్టుకు

ప్రజా గొంతుక డెస్క్ బీసీ రిజర్వేషన్లపై వీలైనంత త్వరగా సుప్రీంకోర్టులో ప్రభుత్వం అప్పీల్ చేస్తుందని పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ చెప్పారు.హైకోర్టు స్టే గురించి ఖర్గేకు వివరించామని సుప్రీంకోర్టుకు వెళ్తున్నామనే విషయం కూడా చెప్పామన్నారు. మంత్రుల మధ్య వివాదాలు చిన్న చిన్న అంశాలు అన్నారు. సమాచార లోపం వల్లే మంత్రుల మధ్య వివాదాలు తలెత్తుతున్నాయని, ఈ వివాదాలు చర్చించిపరిష్కరించుకుంటామన్నారు.



## కాంగ్రెస్‌ను ఓడిస్తేనే హామీలు అమలు



ప్రజా గొంతుక డెస్క్ జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ పార్టీని ఓడిస్తేనే ఆరు గ్యారంటీలు అమలవుతాయని మాజీ మంత్రి హరీశ్ రావు ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ హయాంలో పేదల కోసం బస్తీ దవాఖానలు ఏర్పాటు చేశామన్నారు.




## శ్రీనివాస్ రెడ్డి అంటే ఏంటో అందరికీ తెలుసు

### ఇద్దరు మంత్రులు సమ్మక్క సారక్కలు

ప్రజా గొంతుక డెస్క్ శ్రీనివాస్ రెడ్డి అంటే ఏంటో అందరికీ తెలుసు" అంటూ తాను పారదర్శకంగా వ్యవహరిస్తానని తెలిపారు. తనపై సహచర మంత్రులు ఫిర్యాదులు చేశారన్న వార్తలను ఆయన ఖండించారు. "నామీద ఫిర్యాదు చేయడానికి అసలు ఏముంది? ఎవరైనా చేస్తే అది నిజం కాదని నమ్ముతున్నా" అని పేర్కొన్నారు. సీతక్క, సురేఖ ఇద్దరు మంత్రులు సమ్మక్క సారక్కలాగా పనిచేస్తున్నారు.

# సంక్షేమ హాస్టళ్లపై స్పెషల్ ఫోకస్

ప్రజా గొంతుక డెస్క్ రాష్ట్రంలోని సంక్షేమ హాస్టళ్లపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. పూర్తిస్థాయి వివరాలతో సంక్షేమ హాస్టళ్ల వ్యవస్థలో జవాబుదారీతనం ఉండేలా చర్యలు చేపట్టాలని, హాస్టళ్లలో విద్యార్థులు, టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బందిని పూర్తిగా ఫేస్ రికగ్నిషన్ సిస్టమ్ పరిధిలోకి తీసుకురావాలని, విద్యార్థులకు అందించే భోజనం నాణ్యత తనిఖీకి సాంకేతికతను ఉపయోగించుకోవాలని ఆదేశించారు. విద్యార్థులకు సరైన పోషకాలతో కూడిన పౌష్టిక ఆహారం అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. హాస్టళ్లలో విద్యార్థులకు అందించే దుస్తులు, పుస్తకాలు వారికి చేరుతున్నాయో లేదో ధ్రువీకరించుకోవాలని, మౌలిక వసతులకు సంబంధించి ప్రతీ హాస్టల్‌లో పరిస్థితులపై పూర్తిస్థాయి డేటాను అప్పటికప్పుడు ఆన్ లైన్‌లో ఉంచేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇందుకు అవసరమైన సాంకేతికతను ఉపయోగించుకోవాలన్నారు



RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
# ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
మంగళవారం 14 అక్టోబర్ 2025

## కష్టాల కడలిలో అన్నదాత





అకాల వర్షం అపార నష్టం లబోదిబోమంటూ రైతుల ఆవేదన వలిగొండ 13 ప్రజా గొంతుక ప్రతినిధి రైతు ఆరుగాలం కష్టపడి పండించిన పంటను అమ్ముకుందామని ధాన్యాన్ని ఆరబోశారు. అనుకోకుండా ఆదివారం రాత్రి కురిసిన వర్షానికి తడిసి ముద్ద కావడంతో రైతులకు కంటనీరే మిగిలింది.వలిగొండ మండలంలోని గోపరాజుపల్లి వలిగొండ అరూరు చిత్తాపురం గ్రామాలలో ఆదివారం తెల్లవారుజామున కురిసిన భారీ వర్షానికి మార్కెట్లో పోసిన ధాన్యం తడిసి ముద్దయి జలమలమై పోవడంతో రైతన్నలు లబోదిబోమంటూ విలపించారు సోమవారం మార్కెట్లోకి వెళ్లిన విలేకరులను చూసి రైతులు కన్నీటి పర్వతమయ్యారు వెంటనే స్పందించిన విలేకరులు అధికారుల దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించిన అధికారులు జిపిఓ పరశు రాములు ఏఈఓ సాయి మార్కెట్లను సందర్శించి రైతుల తో మాట్లాడి సమాచారాన్ని అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు రైతులు నష్టపోయిన వారి వివరాలు పాలకూర్ల ఎల్లయ్య చిల్లరి శంకరయ్య గాజుల రాజయ్య యాస దామోదర్ రెడ్డి ఏనుగుల అంజయ్య సంగిశెట్టి చంద్రయ్య పోలబోయిన సత్తయ్య ఎర్ర భూపాల్ మండిపల్లి వెంకన్న సంగిశెట్టి దేవదాసు సలిగంజి లక్ష్మమ్మ గాజుల సర్వయ్యలు ప్రభుత్వం ఆదుకోవాలని వారు విలపించారు

## ఓటు చోరీపై సంతకాల సేకరణను ఉద్యమంగా చేపట్టాలి



టీపీసీసీ ఉపాధ్యక్షులు,ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- దేశ ప్రజాస్వామ్య వ్యవస్థను బలహీనపరుస్తూ, ఓటు చోరీ పద్ధతిలోనే బీజేపీ మూడుసార్లు అధికారంలోకి వచ్చిందని టీపీసీసీ ఉపాధ్యక్షులు, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ విమర్శించారు. ప్రజల ఓటు హక్కును హరించే ఈ కుట్రలకు వ్యతిరేకంగా ఉద్యమాత్మకంగా పోరాడాల్సిన అవసరం ఉందని ఆయన పిలుపునిచ్చారు. బల్మూరు మండలం పోలిశెట్టిపల్లి గ్రామంలో సోమవారం నిర్వహించిన "ఓటు చోరీలపై సంతకాల సేకరణ కార్యక్రమం"లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ మాట్లాడుతూ"ఓటర్ల జాబితాల్లో అవకతవకలు, ఓట్ల తొలగింపులు, అర్హులైన పౌరులకు ఓటు హక్కు లభించకుండా చేసే కుట్రలు ప్రజాస్వామ్యానికి ప్రమాదం. బీజేపీ ప్రభుత్వం ఈ విధంగా ప్రజల నమ్మకాన్ని ద్రోహం చేస్తోంది. ఈ పరిస్థితిని ప్రజలు అర్థం చేసుకుని ఉద్యమంగా మారితేనే దేశంలో నిజమైన ప్రజాస్వామ్యం నిలబడుతుంది" అని అన్నారు.కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా ఓటు హక్కు పరిరక్షణ కోసం సంతకాల సేకరణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాల ద్వారా గ్రామీణ స్థాయిలో ప్రజల్లో చైతన్యం పెంపొందించి, ఎన్నికల ప్రక్రియను పారదర్శకంగా ఉంచే ప్రయత్నం జరుగుతుందని పేర్కొన్నారు. "ఓటు హక్కు ప్రతి పౌరుడి ప్రాథమిక హక్కు. దానిని కాపాడడం ప్రతి ఒక్కరి బాధ్యత. బీజేపీ చేస్తున్న అప్రజాస్వామ్య చర్యలను ప్రజలు తిరస్కరించాలి. ఎన్నికల జాబితాలు క్రమబద్ధీకరించడంలో తప్పులు జరిగితే వాటిని గుర్తించి, ప్రజలు స్వయంగా నిరసన తెలపాలి. ఈ సంతకాల సేకరణ ఉద్యమం ద్వారా బలమైన ప్రజాభిప్రాయాన్ని ప్రభుత్వానికి తెలియజేస్తాం" అని అన్నారు.స్థానిక ప్రజలు ఎమ్మెల్యే వంశీకృష్ణను ఘనంగా ఆహ్వానించి, కార్యక్రమంలో ఆయనతో కలిసి సంతకాలు చేశారు. అనంతరం గ్రామంలోని ప్రజలతో సమావేశమై, ఎన్నికల సమయంలో జాగ్రత్తలు, ఓటు నమోదు ప్రక్రియ, అవకతవకలను నివారించే మార్గాలను వివరించారు."ప్రతి గ్రామంలో ఓటు చోరీ అవగాహన శిబిరాలు నిర్వహించి, యువతను చైతన్య పరచడం కాంగ్రెస్ లక్ష్యం. ప్రజాస్వామ్య రక్షణ కోసం ప్రతి ఒక్కరూ తమ బాధ్యతను గుర్తించాలి" అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ జిల్లా పంచాయతీరాజ్ సంఘటన చైర్మన్ వి.చత్రు నాయక్, మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు వెంకటరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ రాంప్రసాద్ గౌడ్, డీసీసీ ప్రధాన కార్యదర్శి కాశన్న యాదవ్,నాయకులు పరమేష్, సునీల్,రమేష్,అంజి,మల్లేష్,ఇతర స్థానిక నాయకులు,కార్యకర్తలు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## పోలిశెట్టిపల్లిలో నూతన గ్రామ పంచాయతీ భవనానికి భూమిపూజ

గ్రామాభివృద్ధి పట్ల కట్టుబాటుతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని ఎమ్మెల్యే వంశీకృష్ణ ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- బల్మూర్ మండలం పోలిశెట్టిపల్లి గ్రామంలో నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. పీసీసీ ఉపాధ్యక్షులు, అచ్చంపేట ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ సోమవారం భూమిపూజ చేసి పునాదిరాయి వేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ గ్రామాభివృద్ధి పట్ల కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ప్రతి గ్రామంలో అవసరమైన మౌలిక వసతులు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. కొత్త పంచాయతీ భవనం ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందుబాటులో ఉంటాయని చెప్పారు. అభివృద్ధి కార్యక్రమాలను వేగంగా పూర్తి చేసి గ్రామ ప్రజలకు అంకితం చేస్తామని పేర్కొన్నారు.కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్ రెడ్డి వెంకట్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ రాంప్రసాద్ గౌడ్, డీసీసీ ప్రధాన కార్యదర్శి కాశన్న యాదవ్, మాజీ సర్పంచ్ ఎల్లికంటి శ్రీనివాస్, గ్రామ పెద్దలు జయప్రకాశ్ రెడ్డి, యుగంధర్ రెడ్డి, గ్రామ అధ్యక్షుడు పరమేష్, గంట్ల సునీల్, అంజి, రెన్నయ్య, రాజేందర్, మల్లేష్, మురళీధర్ రెడ్డి, అడవయ్య, బుచ్చయ్య, సైదులు, పంచాయతీ కార్యదర్శి ఫజల్,నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన ప్రజా సంఘాలు

కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య):వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం ఘనపూర్ గ్రామానికి చెందిన గజ్జి వెంకటయ్య వారం రోజుల క్రితం హార్ట్ ఎటాక్ తో చనిపోవడం జరిగింది.అతని కుటుంబం భార్య మరియు ముగ్గురు పిల్లలు వాళ్ళ అమ్మ అందరు కూడా పేదరికంతో ఇంటి యజమాని లేని అనాధలుగా బాధలో ఉన్నారు.సోషల్ మీడియా ద్వారా సమాచారం అందుకున్న ఉమ్మడి పాలమూరు జిల్లా అంబేద్కర్ సంఘం అధ్యక్షులు మరియు నాయకులు అందరు కలిసి బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం చేయాలని జిల్లా వాట్సాప్ గ్రూప్లో చర్చించడం వల్ల ఎవరికి తోచిన అమౌంట్ వారు జమ చేసి ఆదివారం రోజు సాయంత్రం స్థానిక కుల్కచర్ల మండల నాయకులు మరియు ఘనపూర్ గ్రామస్తుల ఆధ్వర్యంలో బాధిత కుటుంబ సభ్యులకు పదకొండు వేల రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు నాగని వెంకట్ రాములు,కప్పాపూర్ మాజీ ఎంపీటీసీ ఎం.ఆశన్న, వికారాబాద్ జిల్లా పిఎస్ హెచ్ఎం ఎ అధ్యక్షులు తుప్పలి ఆనంద్ కుమార్,ఉమ్మడి పాలమూరు జిల్లా అంబేద్కర్ సంఘం అధ్యక్షులు పగిద్యాల్ బోరు కృష్ణయ్య, వికారాబాద్ జిల్లా స్వేరోస్ ఉపాధ్యక్షులు సాల్విడ్ వెంకటేష్, గండీడ్ మండల భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు గుమ్మడాల చెన్నయ్య, గండీడ్ మండల అంబేద్కర్ సంఘం అధ్యక్షులు హస్నాబాద్ వెంకటయ్య, గండీడ్ మండల ఎమ్మార్పీఎస్ అధికార ప్రతినిధి రంగారెడ్డిపల్లి జె.వివేకానంద్, కుల్కచర్ల మండల ఎమ్మార్పీఎస్ ఉపాధ్యక్షులు ఇప్పాయిపల్లి మొగులయ్య, గండీడ్ అశోక్, గజ్జి కృష్ణ, చందు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఓటు చోర్ పై సంతకాల సేకరణను విజయవంతం చేయాలి





సూరంశెట్టి కిషోర్.. ప్రజా గొంతుక న్యూస్ //మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు ఓటు చోర్ సంతకాల సేకరణ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులంతా పాల్గొని విజయవంతం చేయాలని మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరం శెట్టి కిషోర్ పిలుపునిచ్చారు. మధిర పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మధిర మండల గ్రామ శాఖ అధ్యక్షుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ బిజెపి ఓటు చోర్ తో ఎన్నికలు జరిగే రాష్ట్రాల్లో అధికారంలోకి రావాలని చూస్తుందని ధ్వజమెత్తారు. మహారాష్ట్ర గుజరాత్ రాష్ట్రంలో కూడా ఓటు చోర్ కు పాల్పడిందని విమర్శించారు. రాత్రికి రాత్రి 60 లక్షల ఓట్లు నమోదు చేసిందని ఆరోపించారు. దీనిని నిరసిస్తూ ఏఐసీసీ అగ్ర నేత రాహుల్ గాంధీ పాదయాత్ర చేపట్టడం జరిగిందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అగ్ర నేత రాహుల్ గాంధీ పిలుపుమేరకు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆదేశాల మేరకు మధిర నియోజకవర్గం వ్యాప్తంగా అన్ని పట్టణాలు గ్రామాల్లో ఓటు చోరీ పైన సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి గ్రామంలో 100కు పైగా సంతకాలు సేకరించి రాష్ట్రపతికి ఎన్నికల కమిషన్కు పంపడం జరుగుతుందన్నారు. జిల్లా వ్యాప్తంగా సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు మధిర మండలంలోని కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు తూమాటి నవీన్ రెడ్డి మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు దుంప వెంకటేశ్వర రెడ్డి సేవాదళ్ అధ్యక్షులు ఆదూరి శ్రీను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కర్నాటి రామారావు నిడమనూరు వంశీకృష్ణ పగిడిపల్లి డేవిడ్ బిట్రా ఉద్దండయ్య, వనమా పిచ్చయ్య ఓబుల లక్ష్మారెడ్డి కరివేద రాంబాబు దూదేకుల జానీ మధిర మండలంలో ని గ్రామ శాఖ అధ్యక్షులు పాల్గొన్నారు




## నేడు మండల కేంద్రానికి ఎమ్మెల్యే రాక..

మార్కెట్ కమిటీ చైర్మన్ ఆంజనేయులు.కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రానికి నేడు పరిగి ఎమ్మెల్యే,డీసీసీ అధ్యక్షులు తమ్మన్నగారి రామ్మోహన్ రెడ్డి, అదేవిధంగాఏఐసీసీ అబ్జర్వర్ వస్తున్నారని మార్కెట్ కమిటీ చైర్మన్,మండల పార్టీ అధ్యక్షులు బి ఎస్. ఆంజనేయులు మీడియాకు ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ కుల్కచర్ల మండల కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులకు నేడు మధ్యాహ్నం 1 :00 గంటకు విజయచంద్ర ఫంక్షన్ హాల్ లో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం ఉంటుంది.కాబట్టి మండలంలోని జిల్లా ముఖ్య నాయకులు,మండల ముఖ్య నాయకులు,వివిధ గ్రామాల అధ్యక్ష, కార్యదర్శులు,మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటిసిలు, పార్టీ కార్యకర్తలు హాజరు కావలని మండల పార్టీ తరుపున కోరినారు.

## మత్కేపల్లి వ్యవసాయ మార్కెట్‌కి భూ కేటాయింపు రైతుల కల సాకారం.

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు మల్లు భట్టి విక్రమార్కకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన చింతకాని, ముదిగొండ మండలాల ప్రజలు మరియు మార్కెట్ కమిటీ పాలకవర్గ సభ్యులుమార్కెట్ నిర్మాణం:త్వరలోనే రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు భట్టి విక్రమార్క సూచనల తో ప్రభుత్వ అధికారులని సమన్వయం చేసుకుంటూ అత్యాధునిక సౌకర్యాలతో నూతన వ్యవసాయ మార్కెట్ నిర్మాణం చేపడతామని మార్కెట్ కమిటీ చైర్మన్ అంబటి వెంకటేశ్వరరావు మరియు పాలకవర్గం సభ్యులు తెలిపారు.ప్రభుత్వ ఉత్తర్వు-% ఖమ్మం జిల్లా కలెక్టర్ %ఉ% జిల్లా మేజిస్ట్రేట్ కార్యాలయంవివరాలు:ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, ఐ.ఏ.ఎస్ ఉత్తర్వులు జారీ చేశారు.మత్కేపల్లి రెవెన్యూ గ్రామ పరిధిలోని సర్వే నంబర్ 41/1 లో ఉన్న 8.00 ఎకరాల ప్రభుత్వ భూమిని నూతన వ్యవసాయ మార్కెట్ యార్డు స్థాపన కొరకు కేటాయించారు.తహసీల్దార్ చింతకాని భూమి అప్పగింత ఆదేశాలు ఇవ్వగాడిస్ట్రిక్ట్ మార్కెటింగ్ ఆఫీసర్ ఖమ్మం మార్కెట్ యార్డు నిర్మాణానికి భూమి వినియోగించవలసిందిగా సూచించారు.స్థలం: మత్కేపల్లి గ్రామం, చింతకాని మండలం, ఖమ్మం జిల్లా.భూభాగం: 8.00 ఎకరాలఉద్దేశ్యం: మత్కేపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డు స్థాపన.తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు భట్టి విక్రమార్క మరియు ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఐ ఏ ఎస్ ఆదేశాల మేరకు మత్కేపల్లి గ్రామ పరిధిలోని సర్వే నంబర్ 41/1లో 8 ఎకరాల ప్రభుత్వ భూమిని మార్కెట్ యార్డు స్థాపన కొరకు కేటాయించారు.ఈ నిర్ణయం ద్వారా చింతకాని, ముదిగొండ మండలాల రైతులకు సౌకర్యవంతమైన వ్యవసాయ ఉత్పత్తుల విక్రయ వేదిక ఏర్పడనుంది. ఇకపై రైతులు దూర ప్రాంతాలకు వెళ్లకుండానే తమ పంటలను స్థానికంగా విక్రయించుకునే అవకాశం లభించనుంది.ఈ నూతన మార్కెట్ యార్డ్ నిర్మాణానికి సహకరిస్తున్న తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లుకి వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావుకి మత్కేపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ తరఫున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.మార్కెట్ యార్డు నిర్మాణం కోసం నిరంతరం కృషి చేస్తున్న తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు భట్టి విక్రమార్కకి మత్కేపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అంబటి వెంకటేశ్వరరావు వైస్ చైర్మన్ పరసగాని తిరుపతిరావు మరియు కమిటీ డైరెక్టర్లు చింతకాని ముదిగొండ మండలాల ప్రజలు ఈ సందర్భంగా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తూ తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు.



GOVERNMENT OF TELANGANA
PROCEEDINGS OF THE COLLECTOR & DISTRICT MAGISTRATE: KHAMMAM
PRESENT: SRI ANUDEEP DURISHETTY, I.A.S.,
IDOC, Khammam-507318

Land Line:08742-224641
Landline-08742-225233

Website:https://Khammam.telangana.gov.in
Mail Id: Collector_kmm@telangana.gov.in
Twitter:@Collector_kmm

DCO/E1/ALIE/0101/2025 Dt:29-09-2025

Sub: Alienation - Alienation of Acs.8.00Gts of Government land in Sy.No.41/1 situated at Mathkepalli Revenue Village, Chinthakani Mandal for establishment of Market Yard at Mathkepalli Village, Chinthakani Mandal - Handing over of advance possession pending finalization of alienation proposals - Orders-issued.

Read: 1.G.O.Ms.No.571, Revenue (Assign-I) Dept., Dated: 14.09.2012.
2.District Marketing Officer, Khammam, Lr.No. DMO /KMM /SMA /102 /2024-25, Dated:08.08.2025.
3.This office Lr.even No., dated:13.08.2025.
4.Tahsildar, Chinthakani Lr.Rc.No.B/534/2025, Dt:11.09.2025.
5.Revenue Divisional Officer, Khammam Lr.Rc.No.C3/2290/2025, Dt:12.09.2025.

&&&


**ORDER:**

In the reference 2nd read above, District Marketing Officer, Khammam requested for allotment of Government land to an extent of Acs.20.00 Gts for establishment of Market Yard at Mathkepalli Village, Chinthakani Mandal.

In this regard in the references 4th read above, Tahsildar, Chinthakani submitted that, an extent of Acs.8.00Gts Government land in Sy.No.41/1 situated at Mathkepalli (Vg), Chinthakani Mandal free from encumbrances is available for establishment of Market Yard.

In view of the above, as per the Rule No.(7) of Government Memo.No.20264/Assn.I(1)/2013, Revenue Department Dated: 06.11.2013 permission is hereby accorded to Tahsildar, Chinthakani Mandal for handing over advance possession of Acs.8.00Gts government land in Sy.No.41/1 situated at Mathkepalli Revenue Village, Chinthakani Mandal to the District Marketing Officer, Khammam for establishment of Market Yard at Mathkepalli Village, Chinthakani Mandal under proper cover of panchanama pending finalization of alienation proceedings.





RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# వినాయకనగర్‌లో రెండో రోజు పోలియో వ్యాక్సినేషన్ కార్యక్రమం


ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి /హైదరాబాద్ బ్యూరో :- వినాయకనగర్ యుపిహెచ్సి పరిధిలోని శ్రీ కాలనీ హిట్స్, జె.జె. నగర్, వాజపేయి నగర్, రేణుక నగర్, మధుర నగర్ వంటి పలు కాలనీల్లో రెండో రోజు పోలియో వ్యాక్సినేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఆరోగ్య శాఖ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం, ప్రతి చిన్నారికి




రెండు పోలియో చుక్కలు తీసుకోవడం అత్యవసరం. ఈ కార్యక్రమం చిన్నారులను పోలియో వ్యాధి నుండి రక్షించడమే లక్ష్యంగా ఏర్పాటు చేయబడింది. ఈ కార్యక్రమంలో వినాయకనగర్ యుపిహెచ్సి ఏఎన్ఎం వి.మంగ, ఆశావర్కర్లు సరిత, ఝాన్సీ, స్వరూప, జ్యోతి, యాకలక్ష్మి, నర్సింగ్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అతివేగం నిర్లక్ష్యంతో ప్రాణనష్టం... అమీర్‌అలి ఫౌండేషన్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/షేక్ షాకీర్: హాలియా: అక్టోబర్: 13 రోజు రోజుకి పెరిగిపోతున్న రోడ్డు ప్రమాదాలు క్షణాల్లో ప్రాణాలు కోల్పోయి మిమ్మల్ని నమ్ముకున్న కుటుంబ సభ్యులకు తీరని శోకంలో వదలటం భాదకరం మన అతివేగంతో మరొకరికి ప్రమాదం జరిగితే వాళ్ళ ఆరోగ్య మరియు ఆర్థిక పరిస్థితి దారుణం గా ఉంటుంది మద్యం సేవించి డ్రైవింగ్ చేసి ప్రాణ నష్టం జరిగాక భాదపడటం అతివేగంలో పోటిపడుతూ మీ జీవితం ఎదుటివారి జీవితాల్లో విషాదం నింపకుండా ఉండాలి, పోలిస్ డిపార్ట్మెంట్ వారి సూచనతో అన్ని అనుమతి పత్రాలు పొంది దూర ప్రయాణం చేసేటప్పుడు హెల్మెట్ తప్పనిసరిగా వాడుదాం




మద్యం సేవించినప్పుడు డ్రైవింగ్ చేయకుండా జాగ్రత్త పడదాం మన కళ్ళముందే రొడ్డు ప్రమాదాల బారినపడి కాళ్ళు చేతులు కొల్పోయిన వారి జీవితాలని గమనించిఅతి వేగం నిర్లక్ష్యం వదిలి సురక్షితంగా ప్రయాణిద్దాం



# ఎమ్మెల్యే దొంతి మాధవ్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన చెన్నారావుపేట మండల ఆర్యవైశ్య సంఘం సభ్యులు.

వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్) , 13 అక్టోబర్ 2025.ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన చెన్నారావుపేట మండల ఆర్యవైశ్య సంఘం సభ్యులు. నర్సంపేట శాసనసభ్యులు శ్రీ దొంతి మాదవరెడ్డి గారి తల్లి దొంతి కాంతమ్మ గారు పరమపదించినారు. ఆమె చిత్రపటానికి పూల మాల వేసి , నివాళులు అర్పించిన చెన్నారావుపేట మండల ఆర్యవైశ్య సంఘం సభ్యులు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పెద్ది సాంబశివుడు , ఉపాధ్యక్షులు వెలగ సోమలింగం , కోశాధికారి శ్రీ దొడ్డ కరుణాకర్ , ఉపాధ్యక్షులు ఆనంతుల సత్యబాబు, కార్యవర్గ సభ్యులు వల్లాల విష్ణు , కాశెట్టి గంగాధర్, వేములపల్లి ప్రకాష్ లు పాల్గొన్నారు.



# ఆర్థిక సహాయంఅందజేసిన చిట్టేడి జనార్ధన్ రెడ్డి

వలిగొండ 13 ప్రజా గొంతుక వలిగొండ మండలంలోని అరురూ గ్రామానికి చెందిన తాంబూర అండాలు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది వారి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎంపీపీ సీనియర్ నాయకులు చిట్టేడి జనార్ధన్ రెడ్డి ఆ కుటుంబానికి ధైర్యం చెప్పి 5000 రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో కసిర బోయిన లింగయ్య బండి రవికుమార్ ఆవుల స్వామి తదితరులు పాల్గొన్నారు



# ఘనంగా దళితరత్న అవార్డు గ్రహీత మేకల నగేష్ జన్మదిన వేడుకలు

కుత్బుల్లాపూర్ అక్టోబర్ 13 ( ప్రజా గొంతుక )నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ నిజాంపేట్ శ్రీ శ్రీ పోచమ్మ నాగదేవత ఆలయం చైర్మన్, దళిత రత్న అవార్డు గ్రహీత,దళిత సంఘాల ఐక్యవేదిక చైర్మన్‌మేకల నగేష్ 49 సంవత్సరాల జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. మేకల నగేష్ జన్మదిన సందర్భంగా నిజాంపేట్ లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ , బాబు జగ్జీవన్ రావ్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆలయం కమిటీ హాల్ లో ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకలలో మాజీ కార్పొరేటర్ మేకల వెంకటేష్, మేకల జీతయ్య, మేకల రవి సోదరుడు మేకల నగేష్ కు శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రావు ఆశయాలను ఆశల కొరకు పనిచేస్తూ నిత్యం ప్రజల మధ్య ఉంటూ కుల మతాలకు అతీతంగా పనిచేస్తూ అందరిలో ఉంటూ మేడ్చల్ జిల్లా ఎస్సీ ఎస్టీ మానిటింగ్ కమిటీ కమిటీ సభ్యులుగా ఉంటూ నిరంతరం అణగారిన వర్గాలకు అండగా ఉంటూ ప్రజాసేవకుడు మేకల నగేష్ అమ్మ వారి ఆశీస్సులతో నిండు నూరేళ్లు అష్టైశ్వర్యాలతో ఆయురారోగ్యాలతో ఉండాలన్నారు. మేకల నగేష్ మాట్లాడుతూ....నాకు ప్రత్యక్షంగా పరోక్షంగా పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆవుల జగదీష్ యాదవ్,మేకల బాలకృష్ణ , శీను , ముత్యాలు, కోదుమగుండ్ల అమృతయ్య, నరేష్, శీను, బాల పీరు తదితరులు పాల్గొన్నారు.



# అల్విన్ కాలనీ 124 డివిజన్ లో ఓట్ చోరీ పై సంతకాల సేకరణ

కూకట్ పల్లి అక్టోబర్ 13 ( ప్రజా గొంతుక )ఆల్విన్ కాలనీ 124 డివిజన్ ఎల్లమ్మబండ జయ శంకర్ కాలనీ ఫేస్2 లోని జయశంకర్ కల్చరల్ వెల్ఫేర్ అసోసియేషన్ వారు కాలనీలో "టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, గ్రేటర్ హైదరాబాద్ స్టాండింగ్ కమిటీ సభ్యులు వి.జగదీశ్వర్ గౌడ్ ఆదేశాలమేరకు ఓటు చోరీ కార్యక్రమాన్ని ఆల్విన్ కాలనీ 124 డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పట్వారి శశిధర్ నేతృత్వంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... ఓటు చోరీ పై నిర్వహించిన సంతకాల సేకరణ కార్యక్రమం కాంగ్రెస్ నేతలు రాహుల్ గాంధీ, మీనాక్షి నటరాజన్, టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ ఏఐసీసీ సభ్యులు ఆదేశలమేరకు ఓటు చోరీ కార్యక్రమాన్ని నిర్వహించారు.పట్వారి శశిధర్ ఆధ్వర్యంలో నిర్వహించిన సంతకాలు సేకరణ కార్యక్రమానికి కాలనీలోని ప్రజలు అందరు పెద్ద ఎత్తున పాల్గొని ఓటు చోరీ సంతకాల సేకరణ కు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు, కమిటీ సభ్యులు ప్రెసిడెంట్ రామ్ రెడ్డి ,జనరల్ సెక్రటరీ దేవానాయక్, సీనియర్ నాయకులు మహమ్మద్ గఫూర్, నరేష్,సురేష్,రమేష్ మహిళలు రఘు స్వరూప, మొహమ్మద్ వహీదా, నూరాజాను, తాహెరా, జానకి,అరుణ,మొహరమ్మా, నాగ బేబీ, బుజ్జి మరియు కాలనీవాసులు ,సాజిద్ పాషా, సతీష్ రాజ్, నేతాజీ, శివశంకర్, యాదవ్, కార్యకర్తలు, యువకులు, టీం పట్వారి తదితరులు పాల్గొన్నారు..

# రాష్ట్రస్థాయి జూనియర్ నెట్ బాల్

## క్రీడల్లో నల్లగొండ జిల్లా క్రీడాకారుల ప్రతిభ

ఉత్తమ ప్రతిభ కనబరిచిన జిల్లా జట్టును అభినందించిన ఎస్జీఎఫ్ సెక్రటరీ – దగ్గుపాటి విమల నల్గొండ జిల్లా ప్రతినిధి/ షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: అక్టోబర్:13 తెలంగాణ రాష్ట్ర స్థాయి జూనియర్ నెట్ బాల్ పోటీలు మహబూబ్ నగర్ జిల్లా పాలమూరు స్టేడియంలో ఈనెల 9, 10, 11 వ తేదీల్లో జరిగాయి. 28 జిల్లాల జట్లు ఈ పోటీలలో పాల్గొనగా నల్లగొండ జిల్లా నెట్ బాల్ క్రీడాకారులు మంచి ప్రతిభ కనబరచగా వారిని ఎస్ జి ఎఫ్ సెక్రెటరీ దగ్గుపాటి విమల అభినందించారని, నల్లగొండ జిల్లా నెట్ బాల్ అసోసియేషన్ సెక్రటరీ జె కిరణ్ కుమార్ తెలిపారు. బాలికల విభాగంలో




నల్లగొండ జిల్లా జట్టు ట్రెడిషనల్ నెట్బాల్ టోర్నమెంట్ నందు ద్వితీయ స్థానం, ఫాస్ట్ 5 టోర్నమెంట్ నందు ద్వితీయ స్థానం లో నిలువగా, బాలుర విభాగంలో నల్లగొండ జిల్లా జట్టు ఫాస్ట్5 టోర్నమెంట్ లో తృతీయ స్థానంలో నిలిచారని కిరణ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. పోటీలలో పాల్గొన్న నల్లగొండజిల్లా క్రీడాకారులు అందరికీ అభినందనలు తెలిపిన కిరణ్ కుమార్, భవిష్యత్తు నెట్ బాల్ టోర్నమెంట్ లలో కూడా ఉత్తమ ప్రతిభ కనబరిచి నల్లగొండజిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆశిస్తున్నానని తెలిపారు

# రక్తదానం చేసి చిన్నారుల ప్రాణాలను కాపాడుదాం

ప్రతి రక్తదాతకు హెల్మెట్ జీడిమెట్ల పోలీస్ స్టేషన్లో మెగా రక్తదాన శిబిరం ప్రజాగొంతుక. న్యూస్. కామారెడ్డి ప్రతినిధి. కరుణాకర్ తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారులకు కావలసిన రక్త నిల్వలు లేకపోవడంతో ప్రాణాలను అరచేత పట్టుకుని జీవిస్తున్నారని వారి ప్రాణాలను కాపాడాలనే ఉద్దేశంతో జీడిమెట్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ గడ్డం మల్లేష్ సహకారంతో మెగా రక్తదాన శిబిరాన్ని ఈ నెల 18వ తేదీ శనివారం రోజున జీడిమెట్ల పోలీస్ స్టేషన్ ఉదయం 10 గంటల నుండి ఈ శిబిరం




ప్రారంభమవుతుందని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు,కామారెడ్డి రక్తదాతల సమూహ అధ్యక్షులు జమీల్ హైమద్ విజ్ఞప్తి చేశాను.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రక్తదానం చేస్తున్న ప్రతి రక్తదాతకు హెల్మెట్ ను దాతల సహకారంతో అందజేయడం జరుగుతుందని అన్నారు.తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వేలాది మంది చిన్నారులు తలసేమియా వ్యాధితో బాధపడుతున్నారని వారి ప్రాణాలను కాపాడాలంటే ప్రతి 15 రోజులకు ఒక యూనిట్ రక్తం వారి జీవితాంతం అవసరం ఉంటుందని దానికోసమే ఈ శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నామని, దీనికి సహకరిస్తున్న గడ్డం మల్లేష్ కు,పోలీస్ శాఖకు,దాతలకు కృతజ్ఞతలను తెలియజేశారు.ఈ శిబిరంలో ఎక్కువ సంఖ్యలో రక్తదాతలు పాల్గొని చిన్నారుల ప్రాణాలను కాపాడాలని అన్నారు. స్వచ్ఛంద సంస్థలు,యువజన సంఘాలు రక్తదాన శిబిరాల ఏర్పాటు చేయడానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో కామారెడ్డి రక్తదాతల సమూహ గౌరవ అధ్యక్షులు డాక్టర్ వేదప్రకాష్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ పుట్ల అనిల్ కుమార్,ఉపాధ్యక్షులు ఎర్రం చంద్రశేఖర్,గంప ప్రసాద్,పర్ష వెంకటరమణలు పాల్గొనడం జరిగింది.

# ఎస్ ఆర్ ఎస్ సి. పి. ప్రాజెక్టు రెండో దశ కాలువకు భీమ్ రెడ్డి నరసింహారెడ్డి .రెడ్డి పేరు పెట్టాలని కలెక్టర్ కు వినతి

ప్రజాగొంతుక. న్యూస్. కామారెడ్డి ప్రతినిధి. కరుణాకర్‌కామారెడ్డి వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు, మాజీ పార్లమెంటు సభ్యులు, ఎంసిపిఐ(యు) పొలిట్ బ్యూరో సభ్యులు,అమరజీవి కామ్రేడ్ భీమిరెడ్డి నరసింహారెడ్డి (బి.ఎన్) గారు పార్లమెంటు సభ్యులుగా ఉన్నప్పుడు ప్రస్తుత సూర్యపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం తిరుమలగిరి మండలం పనిగిరి (ప్రగతి నగర్) వద్ద శ్రీరాంసాగర్ రెండవ దశ (ఎస్సారెస్పీ)కు



1996 మార్చ్ 6న శంకుస్థాపన చేశారు. దీనివల్ల గోదావరి నది జలాలతో వరంగల్, ఖమ్మం,నల్గొండ జిల్లాలలో 30 మండలాలలో 4 లక్షల 30 వేల ఎకరాలకు సాగునీటిని అందించే నీటి పారుదల పథకం ఇది.ఈ గొప్ప మహత్తర కార్యక్రమానికి బి ఎన్ గారు కల్పించి పూనుకున్నారు. పార్టీ జిల్లా కార్యదర్శి జబ్బర్ అన్నారు. 2008లో కామ్రేడ్ బి ఎన్ గారు అమరులు అయిన నాటినుండి నేటి వరకు ఈ ఎస్ ఆర్ ఎస్ పి ప్రాజెక్టుకు కామ్రేడ్ బి ఎన్ గారి పేరు పెట్టాలని ఎం సి పి ఐ(యు) ఆధ్వర్యంలో ఆనాటి రాష్ట్ర ప్రభుత్వాలకు విన్నవిస్తూనే ధర్నాలు, నిరాహార దీక్షలు, పాదయాత్రలు లాంటి అనేక కార్యక్రమాలు చేయడం ప్రజలను భాగస్వామ్యం చేస్తూ డిమాండ్ ను ప్రభుత్వం దృష్టికి ఎం సి పి ఐ (యు) తీసుకెళ్లడం జరుగుతూ వచ్చింది. కానీ నిన్న 12/10/2025 తుంగతుర్తి లో జరిగిన మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి సంతాప సభలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎస్సారెస్పీ రెండవ దశకు రాంరెడ్డి దామోదర్ రెడ్డి.పేరు పెడతామని ప్రకటించారు.24 గంటలు ఇందుకోసం జీవోను తెస్తామని బహిరంగంగా ప్రకటించారు.వీర తెలంగాణ రైతంగ సాయుధ పోరాటంలో తుపాకీ చేతపట్టి దొరలకు భూస్వాములకు నిజాం రజాకార్లకు వ్యతిరేకంగా అలుపెరుగని పోరాటం చేసి దున్నే వానికి భూమి కావాలని 10 లక్షల ఎకరాల భూమిని పంచిన చరిత్ర బిఎన్ గారికి ఉంది. చివరి ప్రాణం పోయే వరకు ప్రజల కోసం తపించి జీవించిన ఉత్తమ పార్లమెంటెన్, అలుపెరుగని కమ్యూనిస్టు కామ్రేడ్ భీమిరెడ్డి నరసింహారెడ్డి గారు. ఆ ప్రాజెక్టుకు ఆయన పేరు పెట్టాలని 17 సంవత్సరాలుగా ఎం సి పి ఐ (యు)చేస్తున్న పోరాటాన్ని రాష్ట్ర ప్రభుత్వం పక్కనపెట్టి వారి రాజకీయ ప్రయోజనాల కోసం మెజార్టీ ప్రజల అభిప్రాయాన్ని కాదని ఈరోజు రాంరెడ్డి దామోదర్ రెడ్డి గారి పేరు పెట్టడం సవాబు కాదంటూ,రాష్ట్ర ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని వెంటనే విరమించుకొని కామ్రేడ్ భీమిరెడ్డి నరసింహారెడ్డి. పేరు ను ఎస్ ఆర్ ఎస్ పి రెండవ దశ కు ప్రకటించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో నరసింహులు పరుశురాం సురేష్ తదితరులు పాల్గొన్నారు

# నాగర్ కర్నూల్ డీసీసీ అధ్యక్షుడి ఎన్నికలకు కాంగ్రెస్ కసరత్తు

"సంఘటన్ సృజన్ అభియాన్ %-% తెలంగాణ" థీమ్‌లో అచ్చంపేటలో జిల్లా స్థాయి సమావేశంప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడి పదవికి దరఖాస్తులు సేకరించేందుకు కాంగ్రెస్ పార్టీ నాగర్ కర్నూల్ జిల్లా శాఖ సోమవారం కసరత్తును ప్రారంభించింది. అచ్చంపేట పట్టణ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన కార్యక్రమాన్ని స్థానిక ఎమ్మెల్యే




చిక్కుడు వంశీకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఏఐసీసీ పరిశీలకులు, పుదుచ్చేరి మాజీ ముఖ్యమంత్రి వి. నారాయణ స్వామి, టీపీసీసీ పరిశీలకులు అమీర్ అలీ ఖాన్, సంధ్యారెడ్డి పాల్గొన్నారు. విలేకరుల సమావేశంలో అబ్జర్వర్లు, ప్రజల ద్వారా నాయకులను ఎంపిక చేయడం ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశమని తెలిపారు. తెలంగాణలోని ప్రతి జిల్లాలో నేతలతో ప్రత్యక్షంగా మాట్లాడి అభిప్రాయాలను సేకరిస్తున్నట్లు, సేకరించిన సమాచారాన్ని టీపీసీసీ,ఏఐసీసీకి నివేదిస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని ప్రధాన నాయకులు, మండల, పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032

# ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

మంగళవారం 14 అక్టోబర్ 2025

## ఆర్టిఐ సాధన కమిటీ ఆధ్వర్యంలో మాగి ముఖేష్ కు ఘన సన్మానం..





ప్రజా గొంతుక న్యూస్ బోనకల్// ప్రతినిధి అంతోటి రవి ప్రసాద్ హైదరాబాద్ రవీంద్రభారతి లో జరిగిన సమాచార హక్కు చట్టం ఆవిర్భావ దినోత్సవం కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆర్టిఐ సమాచార హక్కు చట్టం సాధన కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర కమిషనర్ పీ.వీ శ్రీనివాసరావు మరియు ఆర్టిఐ వ్యవస్థాపకులు జాతీయ అధ్యక్షులు చంటి ముదిరాజ్ చేతుల మీదగా బోనకల్ మండలం చొప్పకట్లపాలెం గ్రామానికి చెందిన మాగి ముఖేష్ కు ఘన సన్మానం జరిగింది. ఈ కార్యక్రమంలో బోనకల్ మండలం అధ్యక్షుడు మాగి ముఖేష్ మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వ అధికారులకు ఎవరైనా అన్యాయం జరిగిందని తెలిసినచో సమాచార హక్కు చట్టం ద్వారా సమాచారం తెలుసుకొని వారికి న్యాయం జరిగే విధంగా పనిచేస్తానని అన్నారు. మండల స్థాయిలో అన్యాయాన్ని అరికట్టే విధంగా ఆర్డీఐ ని ప్రజల్లోకి వెళ్లి వారి సమస్యలు తెలుసుకొని సామాన్యులకు ఆర్టిఐ గురించి పూర్తిగా అవగాహన కల్పిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టిఐ సమాచార హక్కు చట్టం సాధన కమిటీ వ్యవస్థాపకులు మరియు జాతీయ అధ్యక్షులు చంటి ముదిరాజ్ ఆర్టిఐ రాష్ట్ర కమిషనర్ పీ.వీ శ్రీనివాసరావు,డీ.భూపాల్ ప్రధాన కార్యదర్శి మల్లం వెంకటేష్ గౌడ్ ఆర్టిఐ సాధన కమిటీ రాష్ట్ర అధ్యక్షురాలు సూర్య స్రవంతి మరియు 33 జిల్లాల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## రైతులందరినీ ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలి

ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలనే వెంటనే ప్రారంభించాలి వలిగొండ 13 ప్రజా గొంతుక వలిగొండ మండలలో ఆదివారం తెల్లవారుజామున కురిసిన అకాల వర్షానికి మండల వ్యాప్తంగా ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో దాన్యం తడిసి కొట్టుకుపోయిన రైతులందరిని ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని అధికారులు తక్షణమే సర్వే చేసి ప్రభుత్వాన్నికి నివేదిక ఇవ్వాలని సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి డిమాండ్ చేశారు సోమవారం మండల పరిధిలోని వర్క్ పెల్లి గోపరాజుపల్లి కొనుగోలు కేంద్రాలలో తడిసి కొట్టుకుపోయిన ధాన్యాన్ని పరిశీలించారు అకాల వర్షం వలన రైతులు తీవ్రంగా నష్టపోయేలా చేసిందని ఆయన అన్నారు వర్షం కారణంగా దెబ్బతిన్నగా మరోవైపు పంట కోసి మార్కెట్లో అమ్మకానికి పోస్తే ప్రభుత్వం మార్కెట్లను ప్రారంభించకుండా జాప్యం చేయడం వల్ల అకాల వర్షం కారణంగా ధాన్యం తడవడంతో పాటు వరదల్లో కొట్టుకుపోయిందని దీంతో రైతులకు దిక్కుతోచని పరిస్థితి ఏర్పడ్డాయని ప్రభుత్వం వెంటనే స్పందించాలని రైతులందరిని ఆదుకొని రక్షణ చర్యలు చేపట్టాలని తహసిల్దార్ వ్యవసాయ శాఖ అధికారులు పంట నష్టం అంచనా వేయించి యుద్ధ ప్రతిపాదికన ఆదుకునేందుకు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

## అలుగు పోస్తున్న పేరూరు చెరువు పొంగిపొర్లుతున్న వాగులు వంకలు.





నల్గొండ జిల్లా ప్రతినిధి/ షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్:అక్టోబర్:13 నల్గొండ జిల్లా అనుముల మండలం నిన్న రాత్రి నుండి భారీ వర్షాలు కురవడంతో మండలంలోని వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. పేరూరు సోమ సముద్రం చెరువు అలుగు పోస్తున్నాయి. దీంతో సమీప గ్రామాల ప్రజలు వరద ప్రవాహానికి ఇబ్బందులు పడుతున్నారు. అల్వాల చిన్న చెరువు ద్వారా భారీ వరద వస్తుండడంతో కొత్తపల్లి బంధం ఉధృతంగా ప్రవహిస్తూ పేరూరు చెరువులోకి భారీ వరద చేరుతుంది. దీంతో సోమసముద్రం చెరువు నిండుకుండలా తయారై అలుగు పోస్తూ ప్రమాదాన్ని సూచిస్తుంది. భారీ వర్షాలు పడడంతో పేరూరు గ్రామ ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. రహదారి పై నీరు నిలిచి ఉండడంతో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడుతుంది. ఒకపక్క అలుగుతేగి పేరూరు నుంచి హాలియాకు వచ్చే రహదారి బంద్ కావడంతో ఇటు కొరివేని గూడెం మీదగా వచ్చే రహదారి కూడా నీలమయమై రోడ్డుమీద నీళ్ళు ప్రవహించడంతో గ్రామ ప్రజలు అస్తవ్యవస్థ పడుతున్నారు.




## సంక్రమణ రహిత వ్యాధుల పై సమీక్ష

ప్రజా గొంతుక న్యూస్ న్యూస్ అక్టోబర్ 13/ :పాల్వంచలో సంక్రమణ రహిత వ్యాధుల ( ఎన్ సి డి) ఒక ముఖ్యమైన సమావేశం జరిగింది. ఈ సమావేశానికి జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి (డి ఎం హెచ్ ఓ) డా. ఎస్. జయలక్ష్మి అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా డా. జయలక్ష్మి మాట్లాడుతూ, ఎన్సీడీ కార్యక్రమాలలో భాగంగా చేపట్టే స్క్రీనింగ్ కార్యక్రమాలను తప్పనిసరిగా సమయానికి పూర్తి చేయాలని సూచించారు. స్క్రీనింగ్ నిర్వహించిన వెంటనే, అందుకు సంబంధించిన ఆన్‌లైన్ డేటాను ఎటువంటి ఆలస్యం లేకుండా వెంటనే నమోదు చేయాలని, ఈ విషయంలో ఏమాత్రం నిర్లక్ష్యం తగదని స్పష్టం చేశారు. సరైన సమయానికి డేటా నమోదు చేస్తేనే, కార్యక్రమాల పురోగతిని, ఫలితాలను ఉన్నతాధికారులకు పంపడానికి వీలవుతుందని ఆమె తెలిపారు.ఈ సమావేశంలో ప్రోగ్రామ్ ఆఫీసర్ డా. వి. మధువరణ్, శ్రీకాంత్, మరియు ఎన్సీడీ కార్యక్రమాలు అమలు చేస్తున్న ఫ్రంట్‌లైన్ వర్కర్లు పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎన్సీడీ కార్యక్రమాల అమలు తీరు, ప్రజల్లో ఆరోగ్య అవగాహన పెంపొందించడం, మరియు సమయానుసార డేటా ఎంట్రీ ప్రాధాన్యత వంటి అంశాలపై చర్చించారు.ఎన్సీడీలను నియంత్రించడంలో ఫ్రంట్‌లైన్ వర్కర్ల పాత్ర కీలకమని, వారి సహకారంతోనే జిల్లాలో సంక్రమణ రహిత వ్యాధుల నివారణ లక్ష్యాలను చేరుకోగలమని డీఎంహెచ్ఓ ఈ సందర్భంగా పేర్కొన్నారు..

## రైతులు ఆందోళన చెందవలసిన అవసరం లేదు



ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి వలిగొండ 13 ప్రజా గొంతుక వలిగొండ మండలంలో ఆదివారం తెల్లవారుజామున కురిసిన అకాల వర్షానికి తడిసి ముద్దయిన వరి ధాన్యాలను సోమవారం భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ధాన్యాల కొనుగోలు కేంద్రాలను సందర్శించి ధాన్యాలను పరిశీలించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రైతులు ఆందోళన చెందవలసిన అవసరం లేదని ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని ఆయన రైతులకు భరోసా ఇచ్చారు

## రైతులను ఆదుకోవాలి



మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎలిమినేటి సత్యనారాయణ వలిగొండ 13 ప్రజా గొంతుక వలిగొండ మండలంలో ఆదివారం తెల్లవారుజామున కురిసిన భారీ వర్షానికి ఎం తుర్కపల్లి గోపరాజు పల్లి అరూరు వలిగొండ వరకట్పల్లి గ్రామాలలో దాన్యం పూర్తిగా కొట్టుకుపోవడంతో రైతులు నష్టపోయారని దిక్కుతోచని పరిస్థితిలో రైతులు ఉన్నారని ప్రభుత్వం రైతులను ఆదుకోవాలని మాజీ మార్కెట్ డైరెక్టర్ ఎలిమినేటి సత్యనారాయణ అన్నారు



## జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్ష కార్యక్రమంలో

– మహబూబ్నగర్ పార్లమెంటు సభ్యురాలు డీకే.అరుణమ్మ జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 13 (ప్రజా గొంతుక): జోగులాంబ గద్వాల జిల్లా లోని డికె. బంగ్లా లో మహబూబ్ నగర్ పార్లమెంట్ సభ్యురాలు డికె. అరుణమ్మజిల్లా యువ నాయకురాలు డికె. స్నిగ్ధా రెడ్డి గారు గద్వాల జిల్లా మహిళా మోర్చా అధ్యక్షు రాలుగా సమత మధు గౌడ్ ను, జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షుడు గా దేవదాస్ ను నియమించడం జరిగింది. జిల్లా మహిళ మోర్చా, ఓబీసీ మోర్చా నియామక పత్రం అందజేసిన డికె. అరుణమ్మ గారు.. మాపై నమ్మకంతో జిల్లా మోర్చా లు గా నియమించినందుకు డీకే అరుణమ్మ గారికి ,మరియు స్నిగ్ధా రెడ్డి గారికి ధన్యవాదాలు తెలిపారు.

## పార్థివ దేహానికి పూల మాలలతో నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే





బీరం హర్షవర్ధన్ రెడ్డి ప్రజా గొంతుక న్యూస్, చిన్నాంబావి, అక్టోబర్ 13:కొల్లాపూర్ మండలం రామ్ నాయక్ తండాకు చెందిన బీఆర్ ఎస్ నాయకులు మాజీ సర్పంచ్ , మాజీ ఎంపీటీసీ నిరంజన్ నాయక్, కుమారుడు పాత్లావత్ జైపాల్ నాయక్ హార్ట్ ఎటాక్ తో హాస్పిటల్ లో చికిత్స పొందుతూ నిన్న మృతి చెందారు. బీరం హర్షవర్ధన్ రెడ్డి, టిఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే రామ్ నాయక్ తండా లో పాత్లావత్ జైపాల్ నాయక్ మృత దేహానికి పూల మాల వేసి నివాళులు అర్పించి,అంతిమ యాత్ర లో పాల్గొని కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. పాత్లావత్ జైపాల్ నాయక్, మరణం చాలా బాధాకరం వారి కుటుంబానికి తీరని లోటు అని వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## చీకట్లో రోగులు: వెలగని సోలార్



అధికారుల ఉదాసీనతకు ప్రజా గొంతుక న్యూస్ అక్టోబర్ 13/ కొత్తగూడెం : ప్రజల పట్ల వారి నిర్లక్ష్యానికి సింగరేణి సంస్థ వేయించిన సోలార్ లైట్లు ఒక నిలువుటద్దంగా మారాయి. ఎంతో ఉదారంగా, కార్పొరేట్ సామాజిక బాధ్యత( సి ఎస్ ఆర్) కింద వేసిన ఈ లైట్లు ప్రస్తుతం పనిచేయక, చీకట్లో ప్రయాణించే జనాన్ని, ముఖ్యంగా రోగులను వెక్కిరిస్తున్నాయి.త్రి ఇంక్లైన్ నుండి ముఖ్యమైన కొత్తగూడెం మాతా శిశు ఆసుపత్రి వరకు సింగరేణి సంస్థ ఏర్పాటు చేసిన సోలార్ లైట్లు దాదాపుగా అన్నీ ఆగిపోయాయి. ఒకటి, అర లైట్లు మాత్రమే మిణుకు మిణుకుమంటున్నాయి. అది కూడా రాత్రి 12 గంటల వరకు వెలుగుతాయి రాత్రి ఒంటిగంట నుంచి సోలార్ బ్యాటరీ లో చార్జింగ్ లేక ఒకటి కూడా పనిచేయదు రోడ్డంతా అంధకారమే.14 నంబర్ నుంచి 3 ఇంక్లైన్ వరకు సాధారణ విద్యుత్ దీపాలు బదులు సోలార్ లైట్లు ఏర్పాటు చేసిన సింగరేణి అధికారులు అవి కొద్ది రోజుల వరకు వెలిగి, అవి మున్నాళ్ల ముచ్చటగా మిగిలిపోయాయి. సింగరేణి సంస్థ పెద్ద మనసుతో వేసిన ఈ లైట్లు పనిచేయకపోవడంతో, ఆ సంస్థ కూడా వీటిని బాగు చేయించలేని పరిస్థితి ఉందా అని ప్రజలు గుసగుసలు లాడుతున్నారుపరిస్థితి ఎంత దయనీయంగా ఉందంటే, మాతా శిశు ఆసుపత్రి గేటు వద్ద కూడా లైట్లు లేవు. అత్యవసర పరిస్థితుల్లో వచ్చే రోగులు, గర్భిణీ స్త్రీలు, చిన్నపిల్లల తల్లిదండ్రులు చీకట్లోనే ఆసుపత్రిలోకి వెళ్లాల్సిన పరిస్థితి. దీనిని చూసిన రోగులు, ఎవరికి చెప్పాలో అర్థం కాక తల పట్టుకుంటున్నారు.ప్రజల ప్రాణాలతో ముడిపడి ఉన్న ఈ ప్రాంతంలో వెలుగు లేకపోవడం అధికారుల ఘోరమైన ఉదాసీనతకు పరాకాష్ట. రోడ్డు భద్రత, మహిళల భద్రత, అత్యవసర వైద్య సేవలకు వెళ్లేవారికి సౌలభ్యం... ఈ అన్ని అంశాలను అధికారులు విస్మరించడం దారుణం. సింగరేణి సంస్థ ఖర్చు పెట్టిన లక్షలాది రూపాయల సోలార్ లైట్లు ఎందుకు పనిచేయడం లేదు? వాటి నిర్వహణ బాధ్యత ఎవరిది? త్రి ఇంక్లైన్ పంచాయతీ అధికారులు, చుంచుపల్లి మండల అధికారులు, మరియు జిల్లా పంచాయతీ అధికారి ఈ సమస్యను ఎందుకు పట్టించుకోవడం లేదు? ప్రజల ఆరోగ్యానికి అత్యంత కీలకమైన మాతా శిశు ఆసుపత్రి మార్గంలో కూడా వెలుగు లేకపోవడంపై సంబంధిత వైద్య ఆరోగ్య శాఖ అధికారులు ఎందుకు మౌనం వహిస్తున్నారు?ఇప్పటికైనా జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు ప్రజలపై దయతో, తమ బాధ్యతను గుర్తించి, వెంటనే ఈ సోలార్ లైట్లను లేదా కనీసం సాధారణ వీధి దీపాలను ఏర్పాటు చేయించాలని పట్టణ ప్రజలు, రోగులు, వారి బంధువులు వేడుకుంటున్నారు. ప్రజల పట్ల బాధ్యత లేని ఈ ఉదాసీనతకు ముగింపు పలకాలని ప్రజలు కోరుకుంటున్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
# ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





### దుర్గా భవాని ప్రత్యేక పూజల పట్టు వస్త్రాలు కలుశాన్ని

## సమ్మి గౌడ్ కి అందజేసిన అన్నదాత యూత్ అసోసియేషన్ కమిటీ

ప్రజాగొంతుక/ కేసముద్రం /అక్టోబర్ /13 కేసముద్రం మండలం తాళ్ల పూసపల్లి గ్రామం లో అన్నదాత యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శ్రీ దుర్గా భవాని మాతా దేవి ప్రత్యేక పూజల్లో తొమ్మిది రోజులపాటు ఉన్నటువంటి కలుశాన్ని,ప్రతిరోజు అమ్మవారి అలంకరణలో భాగంగా ఉన్న పట్టు వస్త్రాలను తాళ్లపూస పల్లి అన్నదాత యూత్ అసోసియేషన్ కమిటీ యువత సమ్మి గౌడ్ ఫౌండేషన్ అధినేత కాంగ్రెస్ మండల నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్ కి అందజేశారు.ఈ సందర్భంగాసమ్మయ్య గౌడ్ మాట్లాడుతూ.... ఆ దుర్గామాత తల్లి పూజలతో వర్ధిల్లిన పట్టు వస్త్రాలు,కలుశం అన్నదాత యూత్ అసోసియేషన్ కమిటీకి, నాకు అందేలా చేసిన దుర్గామాతకు, అసోసియేషన్ కమిటీ సభ్యులందరికీ నా తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అన్నారు.కార్యక్రమంలోలి కమిటీ సభ్యులు కమలాకర్,రాజు, మధుకర్,నరేందర్, విక్రమ్,శివరామకృష్ణ, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.



## నిజాయితీకి మారుపేరు కామ్రేడ్

### మాజీ ఎమ్మెల్యే గుండా మల్లేష్ 5వ వర్ధంతి

ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో మామిడాల రవీందర్ మంచిర్యాల జిల్లా రామకృష్ణాపూర్ సోమవారం సిపిఐ పార్టీ కార్యాలయం లో మాజీ ఎమ్మెల్యే గుండా మల్లేష్ 5 వ వర్ధంతి నీ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ పట్టణ కార్యదర్శి మిట్టపల్లి శ్రీనివాస్ సిపిఐ నాయకులతో కలిసి అమరుని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమరజీవి కామ్రేడ్ గుండా మల్లేష్ తన జీవిత కాలం పూర్తిగా ప్రజా ఉద్యమాలతో ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడిన గొప్ప వ్యక్తి అని ,సింగరేణి కార్మికుల హక్కులకోసం జరిగిన ఉద్యమాలకు పెద్దన్న పాత్ర వహించారు అలాగే.పీపుల్స్ వార్ - మావోయిస్ట్ నాయకులను బూటకపు ఎన్కౌంటర్ లు చేస్తే బూటకపు ఎన్కౌంటర్ లకు వ్యతిరేకంగా పోరాడారు.తెలంగాణ ఉద్యమంలో శ్రీకృష్ణ కమిటీకి తెలంగాణ రాష్ట్రం ను ఎలాంటి షరతులు లేకుండా తెలంగాణ రాష్ట్రాన్ని ప్రకటించాలని డిమాండ్ చేశారు.అసెంబ్లీ లో పేదప్రజల సమస్యలపై నిలదీసేవారు.నిజాయితీకి మారు పేరు గుండా మల్లేష్ అని ఈ సందర్భంగా పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో, సిపిఐ జిల్లా జిల్లా సమితి సభ్యులు మిట్టపల్లి పౌలు, కాదండి సాంబయ్య,ఎగుడ మొండి, సిపిఐ నాయకులు,మద్దెల శంకర్,బోయపోతుల కొమురయ్య ,తోకల రాజన్న కుర్మ రమేష్,గొడిసెల గురువయ్య పొలవేన చందర్ తదితరులు పాల్గొన్నారు.



## ఎంపీ వద్దిరాజు మాజీ మంత్రులు కేటీఆర్,తన్నీరు,తలసాని తదితర

### ప్రముఖులతో కలిసి ఎన్నికల ప్రచార సభలో

ప్రజాగొంతుక/ జూబ్లీహిల్స్ /అక్టోబర్ /13 జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గం ఉప ఎన్నిక సందర్భంగా రహమత్ నగర్ శివమ్మ పాపిరెడ్డి హిల్స్ లోని మైదానంలో సోమవారం జరిగిన బీఆర్ఎస్ సభకు కార్యకర్తలు, అభిమానులు, స్థానికులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర పార్టీ కార్యనిర్వహక అధ్యక్షులు కే.టీ.రామారావు,మాజీ మంత్రులు తన్నీరు హరీష్ రావు,తలసాని శ్రీనివాస్ యాదవ్,వీ.శ్రీనివాస్ గౌడ్, మల్లారెడ్డి తదితర ప్రముఖ నాయకులతో కలిసి పాల్గొన్నారు.

## మహిళా హత్య సంఘటన స్థలాన్ని

స్వయంగా పరిశీలించిన జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు ప్రజాగొంతుక (మెదక్ ప్రతినిధి అక్టోబర్ 13 ) కూల్చారం పోలీస్ స్టేషన్ పరిధిలోని ఏడుపాయల వద్ద మొదటి వంతెన సమీపంలోని వెంచర్లో జరిగిన మహిళా హత్య సంఘటన స్థలాన్ని జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, ఐపీఎస్ స్వయంగా పరిశీలించారు.జిల్లా ఎస్పీ ఈ ఘటనపై ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశామని, హత్య చేసిన నిందితులను గుర్తించి పట్టుకునేందుకు వేగవంతమైన దర్యాప్తు చేపట్టాలని సంబంధిత పోలీసు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.ఈ సందర్భంలో మెదక్ డియస్పి ప్రసన్న కుమార్ మరియు సీసీస్ ఇన్స్పెక్టర్ కృష్ణ మూర్తి మరియు కూల్చారం ఎసై మోహినొద్దీన్ గారు సిబ్బంది ఉన్నారు.



## ఓటుచోరీ సంతక ప్రచారం సభలో పాల్గొన్న కిషోర్ రెడ్డి

కుత్బుల్లాపూర్ అక్టోబర్ 13 (ప్రజా గొంతుక) కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని గాజులరామారం సత్యగౌరి కన్వెన్షన్ లో మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ నిర్వహించిన ఓటు చోరి సంతకం ప్రచార సమావేశంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువనాయుకులు బొంగునూరి కిషోర్ రెడ్డి.టీపీసీసీ ప్రధాన కార్యదర్శి చరణ్ కౌశిక్ యాదవ్, కావలి గణేష్, నవీన్ రెడ్డి లుఅనంతరం సంతకాల సేకరణ లో భాగంగా బొంగునూరి కిషోర్ రెడ్డితో పాటు నియోజకవర్గం ప్రజలు,నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొని సంతకాలు చేశారు.






## పాలమాకుల కాలనీ సమస్యల

### పరిష్కారానికి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ హామీ

డ్రైనేజీ, మురుగునీటి సమస్యపై నిధులు మంజూరు చేసి పనులు పూర్తి చేస్తామని వెల్లడిప్రజా గొంతుక.శంషాబాద్ పాలమాకుల గ్రామంలోని కళబాయి బస్తీ వాసులు సోమవారం ఉదయం మాజీ జెడ్పిటిసి నీరటి తన్వీ రాజు ముదిరాజ్తో కలిసి రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ను ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా కాలనీలో ఎన్నో ఏళ్లుగా కొనసాగుతున్న డ్రైనేజీ, మురుగునీటి సమస్యను పరిష్కరించాలని కోరారు. వారి వినతిపై తక్షణం స్పందించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, నిధులు మంజూరు చేసి సమస్య పరిష్కారానికి పనులు త్వరగా పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు గుడాల ఇందిరా కృష్ణయ్య గౌడ్, కొడావత్ సరితా రవీందర్ నాయక్, పార్టీ మండల ఉపాధ్యక్షుడు కోటేశ్వర్ గౌడ్, గ్రామ అధ్యక్షుడు మనోజ్ కుమార్, ఉత్తమ్, కాలనీ వాసులు వెంకన్న పంతులు, బోయ చెన్నయ్య, సారా బాలరాజు, చెవుల సురేష్, కావలి మల్లేష్, నీళ్ల శ్రీనివాస్, బోయ రామచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో కార్యక్రమం విజయవంతమైంది.

## తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ నూతన కార్యవర్గం

ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి అదిలాబాద్ జిల్లా బ్యూరో మామిడాల రవీందర్ మంచిర్యాల జిల్లా సోమవారం హైదరాబాద్ కోఠీ ఇండియన్ మెడికల్ అసోసియేషన్ కాన్ఫరెన్స్ హాలు లో ఆదివారం నాడు టి. సి. ఏ. రాష్ట్ర మాజీ అధ్యక్షులు ఎండల లక్ష్మీనారాయణ నేతృత్వంలో తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ నూతన రాష్ట్ర కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లు మంచిర్యాల జిల్లా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు పైడిమల్ల నర్సింగ్ తెలిపారు.నూతన టిసిఏ రాష్ట్ర అధ్యక్షులుగా మాజీ పార్లమెంట్ సభ్యులు బి.బి. పాటిల్, ప్రధాన కార్యదర్శిగా ధరం గురువారెడ్డి, ఉపాధ్యక్షులుగా డాక్టర్ ప్రేమ్ చందర్ రెడ్డి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు అయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా నుండి తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు పైడిమల్ల నర్సింగ్, కార్యదర్శి అల్లం వెంకటేశ్వర్లు, సంయుక్త కార్యదర్శి మడే రాజేష్, కో ఆర్డినేటర్ జాడి శేఖర్, కోచ్ అల్లం గౌతమ్ పాల్గొని ఈతెలియజేసినారు సందర్భంగాఎన్నిక అయిన వారికి శుభాకాంక్షలు తెలియజేసినారు






## సీసీ రోడ్డు శంకుస్థాపనలో పాల్గొన్న కొలన్ హన్మంత్ రెడ్డి

కుత్బుల్లాపూర్ అక్టోబర్ 13 ( ప్రజా గొంతుక ) కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని సింహపురి కాలనీలో సీసీ రోడ్డు పూర్తిగా పాడువటంతో తీవ్ర ఇబ్బంది అవుతుండడంతో కాలనీ వాసులు నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డిని సంప్రదించగా వారి సమ్యసపై స్పందించి కార్పొరేషన్ ఫండ్స్ ద్వారా సిసి రోడ్ నిర్మాణానికి మంజూరు చేయించి శంకుస్థాపన కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా పాల్గొన్న నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి. అనంతరం కాలనీ వాసులు శాలువాతో సత్కరించి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో 2వ డివిజన్ కార్పొరేటర్ చిట్ల దివాకర్, ఎన్.ఎమ్.సి అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, జనరల్ సెక్రటరీ కొలన్ జీవన్ రెడ్డి, బుచ్చిరెడ్డి, సత్తిరెడ్డి, నర్సింహారెడ్డి, అశోక్ రెడ్డి,సంజీవ రెడ్డి, రామ్ కుమార్, సత్యనారాయణ రెడ్డి, దేవేందర్, దుర్గారావు, శ్రీనివాస్ రావు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రద్ధాంజలి ఘటించిన సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండలం ప్రజా గొంతుక న్యూస్ అక్టోబర్/13 వట్టం వారి గుంపు గ్రామ పంచాయతీలోని ఆరెం వారి గుంపు గ్రామానికి చెందిన లికొమరం మహేష్.(26) విద్యుత్ షాక్ తో మరణించగా వారి పార్థివ దేహం వద్ద నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ కరకగూడెం మండల అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ కార్యక్రమంలోమాజీ ప్రజా ప్రతినిధులు,మండల నాయకులు,కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు..



## పాశం గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో

### కాంగ్రెస్ పార్టీని వీడి బీఆర్ఎస్ లో చేరికలు.

ప్రజాగొంతుక న్యూస్ గుర్రంపోడు గుర్రంపోడు మండలం చింతగూడెం గ్రామపంచాయతీ శాఖాజీపురం గ్రామానికి చెందిన దేవరకొండ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ గంగుల ఓంకారం యాదవ్,పేర్ల వెంకట్ రెడ్డి, అందుగుల లింగయ్య కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి సోమవారం పాశంవారి గూడెం లోని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పాశం గోపాల్ రెడ్డి నివాసంలో పాశం గోపాల్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.వారికి పాశం గోపాల్ రెడ్డి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పార్టీ కార్యకర్తలకు ఏ ఆపద వచ్చినా వెన్నంటి ఉండి ఆదుకుంటానని,త్వరలో బీఆర్ఎస్ పార్టీలోకి భారీ చేరికలు ఉంటాయని అన్నారు.ఈ కార్యక్రమంలో కూనూరు సైదిరెడ్డి, పోలబోని బిక్షం,పేర్ల జైపాల్ రెడ్డి, అమరవాది ఇస్తారి,బోడ సురేష్, చిర్రబోయిన వెంకటయ్య, అందుగుల వెంకటయ్య,సన్నాయి ల వెంకటయ్య,అమరవాది రమేష్,గిరి సత్తయ్య,ఆరేపల్లి శ్రీశైలం,చిన్న తదితరులు పాల్గొన్నారు.



## సివిల్ వివాదాల్లో పోలీసులు తల దూర్చవద్దు

గీత దాటితే వేటు తప్పదు: డీజీపీ శివధర్ రెడ్డి వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్), 13 అక్టోబర్ 2025.సివిల్ వివాదాల్లో పోలీసులు తలదూర్చవద్దని, సివిల్ వివాదా లను పరిష్కరించిన పోలీసు స్టేషన్లు, సంబంధిత అధికా రులపై తక్షణమే వేటు పడుతుందని డీజీపీ శివధర్ రెడ్డి హెచ్చరించారు. హెూం గార్డు నుంచి ఐపీఎస్ అధికారి వరకూ ఎవరూ సివిల్ వివాదాల్లో తల దూర్చవద్దని కోరుతూ రాష్ట్ర పోలీసులనుద్దేశించి రాసిన అంతర్గత లేఖలో శివధర్ రెడ్డి పేర్కొన్నారు. సివిల్ వివాదాలు సివిల్ కోర్టుల పరిధిలోకి వస్తాయన్న సంగతి ప్రతి పోలీసుకూ తెలుసునని, అయినా వాటిపై దృష్టి సారించే అధికారు లపై కఠిన చర్యలు తప్పవని తేల్చి చెప్పారు. పోలీసు యూనిఫామ్, అవినీతి కలిసి ఉండకూడదన్న డీజీపీ.. అవినీతి, అక్రమాలపై కేసులు నమోదు చేసి న్యాయస్థానం ముందు నిలబెట్టాల్సిన పోలీసులే అవినీతికి పాల్పడితే ప్రజల్లో నమ్మకం పోతుందని చెప్పారు..



RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
మంగళవారం14అక్టోబర్2025



# బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ లోకి భారీగా చేరికలు

కందుకూరు మండలంలో గులాబీకి ఎదురుదెబ్బ కందువాలు కప్పి పార్టీలో ఆహ్వానించిన లక్ష్మారెడ్డి ( కేఎల్ఆర్) (ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం అక్టోబర్ 13:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండలం కాంగ్రెస్ కు కంచుకోటగా మారుతుంది. సీఎం రేవంత్ రెడ్డి, తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి పర్యవేక్షణలో ఫ్యూచర్ సిటీ ఐకానిక్ గా నిలవటంతో ప్రజలు హస్తంపార్టీ వైపు మొగ్గుతున్నారు.ఇవాళ దాసర్లపల్లి గ్రామం నుంచి బీఆర్ఎస్ నాయకులు జంబుల శివరాంరెడ్డి సహా పలువురు నేతలు మార్కెట్ కమిటీ డైరెక్టర్ కందూరి యుగంధర్ గౌడ్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, పార్టీ నాయకుల ఆధ్వర్యంలో కాంగ్రెస్ లో భారీగా చేరారు.ఈ సందర్భంగా కందువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన కేఎల్ఆర్... పాత, కొత్త తేడా లేకుండా అందరికీ సమాన అవకాశాలు, గౌరవం కల్పిస్తామని చెప్పారు. ఫ్యూచర్ సిటీతో మహేశ్వరం %-% మహానగరంగా అభివృద్ధి చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డికి వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని స్థానాలు గెలిచి బహుమతిగా ఇద్దామని సూచించారు.భవిష్యత్ తరాలకు విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు రావాలంటే కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమన్నారు కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి. ఈ కార్యక్రమంలో కందుకూరు మండలం నాయకులు, మార్కెట్ కమిటీ సభ్యులు, మాజీ ప్రజాప్రతినిధులు, వివిధ విభాగాల నేతలు పాల్గొన్నారు.

# మహిళఆత్మహత్యకుకారణ మైన వ్యక్తిపై కేసు నమోదు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం ప్రజా గొంతుక న్యూస్ అక్టోబర్/13 మల్లెల మడుగు గ్రామానికి చెందిన దూదిమెట్ల సరిత వయసు 35 సంవత్సరాలు అనే మహిళ తన భర్తతో గొడవపడి కొన్ని సంవత్సరాలుగా భద్రాచలంలోని పెట్రోల్ బంక్ లో పని చేస్తూ నివసిస్తుంది. ఆమెతో పరిచయం పెంచుకున్న భద్రాచలం సబ్ రిజిస్టార్ ఆఫీసులో ప్రైవేటుగా అటెండర్ పనిచేసే్ వ్యక్తి ఆమె దగ్గర డబ్బులు తీసుకోవడమే కాకుండా ఆమెను మానసికంగా ఇబ్బంది పెడుతూ ఉండడంతో తేదీ 11 10 2025న మల్లెల మడుగు లోని తన ఇంటి వద్ద గడ్డి మందు తాగి అపస్మారక స్థితిలోకి వెళ్ళగా భద్రాచలం ప్రభుత్వ ఆసుపత్రి అక్కడి నుంచి ప్రైవేటు ఆసుపత్రికి తరలించే చికిత్స చేయగా ఈరోజు ఉదయం మరణించినది ఇట్టి విషయంపై మృతురాలి సోదరుడు ఉడతల లింగమల్లు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడమైనది.




# జూబ్లీహిల్స్ బి ఆర్ ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మాగంటి సునీతను ఓదార్చిన నర్సాపూర్ఎమ్మెల్యేసునీతాలక్ష్మారెడ్డి..

ప్రజాగొంతుక//నర్సాపూర్//అక్టోబర్13//జూబ్లీహిల్స్ రహమత్ నగర్ లో భారత రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో సోమవారం విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్,మాజీ మంత్రి హరీష్ రావులు హాజరై జూబ్లీహిల్స్ ఉపఎన్నికల పై కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే అభ్యర్థి మాగంటి సునీత మాట్లాడుతూ భర్త గోపీనాథ్ ను తలచుకొని కంట తడిపెట్టి కొద్దిసేపు భావోద్వేగానికి గురయ్యారు. ఈ సమావేశానికి హాజరైన నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి మాగంటి సునీతను ఓదార్చి ధైర్యాన్ని చెప్పారు.గోపి నాథ్ ఆశయాలనుముందుకు తీసుకెళ్లాలని మాగంటి సునీతకు సూచించారు.

# పైప్లైన్ రోడ్డులో స్టీల్ బ్రిడ్జ్నిర్మాణంతక్షణమేప్రారంభించాలి




కుత్బుల్లాపూర్ అక్టోబర్ 13 (ప్రజా గొంతుక) కుత్బుల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలో సుచిత్ర నుండి షాపూర్ నగర్ వరకు వెళ్లే ప్రధాన రోడ్డులో ఫాక్ సాగర్ నాలాపై కేవలం 10 అడుగుల రోడ్ మాత్రమే ఉండటం వల్ల ప్రతిరోజు వందలాది వాహనదారులు తీవ్ర ట్రాఫిక్ సమస్యలను ఎదుర్కొంటున్నారు.ఈ సమస్యపై పలుమార్లు ప్రజలు ఆందోళన వ్యక్తం చేసినా ఇప్పటివరకు ఎలాంటి శాశ్వత పరిష్కారం లభించలేదు.2022లో ఎస్ఆర్డీపీ ప్రాజెక్టు కింద రూ.56 కోట్ల నిధులు ఈ ప్రాంతానికి మంజూరయ్యాయని సంబంధిత జీవోలో స్పష్టంగా పేర్కొనబడింది. అయితే ఇప్పటికీ పనులు ప్రారంభం కాలేదు. ఈ నేపథ్యంలో పులి బలరాం ఆకుల సతీష్ ల నాయకత్వంలో స్థానిక ప్రజలు కుత్బుల్లాపూర్ డిప్యూటీ కమిషనర్ నరసింహకు సోమవారం ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ....కుత్బుల్లాపూర్ ప్రజలు దశాబ్దాలుగా ట్రాఫిక్ కష్టాలతో సతమతమవుతున్నారని మూడు సార్లు హ్యాట్రిక్గా గెలిచిన టీఆర్ఎస్ ఎమ్మెల్యే వివేకానంద 2022లో ఎస్ఆర్డీపీ కింద రూ.56 కోట్ల నిధులు మంజూరయినట్లు చెప్పుకొని ప్రజలతో ప్రచారం చేసినా ఈరోజు వరకు ఒక్క పనీ ప్రారంభం కాలేదని ప్రజలను మోసం చేసిన ఈ ఎమ్మెల్యేకి రాబోయే ఎన్నికల్లో తగిన బుద్ధి చెబుతారని అన్నారు.తన సొంత గ్రామంలోని రోడ్డు విస్తరణ పనుల వల్ల భూములు కోల్పోయిన ప్రజలకు ఇప్పటివరకు నష్టపరిహారం కూడా ఇవ్వలేని ఎమ్మెల్యే ఇప్పుడు బ్రిడ్జ్ పనులు చేయకుండానే సన్మానాలు చేసుకోవడం సిగ్గుచేటని విమర్శించారు. వెంటనే ఎస్ఆర్డీపీ, జీహెచ్ఎంసీ అధికారులు స్టీల్ బ్రిడ్జ నిర్మాణ పనులు ప్రారంభించకపోతే మున్సిపల్ ఆఫీస్ ముందు భారీ ధర్నా చేపడతామని హెచ్చరించారు. జీడిమెట్ల డివిజన్లో పార్క్ అభివృద్ధి పనులు తక్షణమే ప్రారంభించాలని,అలాగే జీడిమెట్ల డివిజన్ పరిధిలోని రుక్మిణి ఎస్టేట్ కాలనీలో పార్క్ స్థలాన్ని ఎమ్మెల్యే బంధువులు ఆక్రమించినట్లు స్థానికులు ఫిర్యాదు చేయగా, హైడ్రా అధికారులు తక్షణమే స్పందించి ఆ స్థలాన్ని రక్షించి కాంపౌండ్ వాల్ నిర్మించి బోర్డు ఏర్పాటు చేశారు.అయితే ఇప్పటివరకు పార్క్ శుభ్రత, పచ్చదనం, బెంచీలు, పిల్లల ఆట స్థల అభివృద్ధి వంటి పనులు చేపట్టకపోవడంపై పులి బలరాం ఆకుల సతీష్ డిప్యూటీ కమిషనర్ను నిలదీశారు. దీనిపై స్పందించిన డిప్యూటీ కమిషనర్ వారం రోజుల్లో పార్క్ను పూర్తిగా అభివృద్ధి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నల్ల జై శంకర్ గౌడ్, అరుణ్ రావు, జగదీష్ గుప్తా, దయాకర్, రామకృష్ణ, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కార వేదిక



ప్రజాగొంతుక (మెదక్ ప్రతినిధి అక్టోబర్ 13)ప్రజల అర్జీలు, వినతులు, సమస్యలు నేరుగా అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కల్పించే కార్యక్రమమే" ప్రజావాణి "అని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు.సోమవారం రోజు 58 ప్రజావాణిలో వినతులు స్వీకరించారు. భూ సమస్యల కోసం 24,పెన్షన్ కోసం 10,ఇందిరమ్మ ఇండ్లు కోసం 6, ఇతర 18 మొత్తం 58 వచ్చాయన్నారు.ప్రతి సోమవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు తమ అర్జీలు సమర్పించరూ. ప్రజా సమస్యలకు తక్షణ స్పందన, వేగవంతమైన పరిష్కారం అందించడం ఈ వేదిక యొక్క ప్రధాన లక్ష్యం అని జిల్లా కలెక్టర్ అన్నారు.అధికారులు ప్రజావాణి ద్వారా అందిన ప్రతి అర్జీపై సమగ్ర పరిశీలన చేసి, తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించరూ. ప్రజల అభ్యర్థనలను గౌరవిస్తూ, పారదర్శకతతో, సమయపాలనతో సేవలందించాలని తెలిపారు.ప్రజావాణి వేదిక ద్వారా ఇప్పటివరకు చాలా సమస్యలు పరిష్కారమయ్యాయనీ ,ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య సమన్వయాన్ని బలపరచడంలో ఈ కార్యక్రమం ముఖ్యపాత్ర పోషిస్తోందనీ తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, జెడ్పి సీఈఓ ఎల్లయ్య, డి ఆర్ డి ఓ శ్రీనివాస్ రావు, ట్రైనీ ఆర్ డి ఓ.మెహమ్మద్.అహ్మద్ జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# సుప్రీంకోర్టు చీఫ్ జడ్జిస్ బిఆర్ గవాయి పై దాడిని ఖండించిన..



(ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం అక్టోబర్ 13:) ఎమ్మెస్ పి జిల్లా అధ్యక్షులు రావుగళ్ల బాబు మాదిగ మాట్లాడుతూ...సిజే గవై మీద జరిగిన దాడికి నిరసన ఎమ్మార్పీఎస్ నల్ల జెండాలతో దళితుల ఆత్మగౌరవ నిరసన ప్రదర్శన ర్యాలీ కలెక్టరేట్ ముందు ధర్నా సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బి,ఆర్ గవాయి గపై దాడి చేసిన అడ్వకేట్ రాకేష్ కిషోర్ ని అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలి.ఈ ఘటనపై లోతైన విచారణ జరిపి దాడి వెనుక ఉన్న శక్తులను గుర్తించి శిక్షించాలి.దాడి ఘటనను సుమోటో గా స్వీకరించి నిందితులపై క్రిమినల్ కేసులు బుక్ చేసి కఠినంగా శిక్షించాలి.22న ఛలో హైదరాబాద్ తో భారీ నిరసన ప్రదర్శన ర్యాలీని చేపట్టి ఆందోళన నిర్వహిస్తామని, అనంతరం ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక, మహారాష్ట్ర, చత్తీస్గడ్, పాండిచ్చేరి, డిల్లీ రాష్ట్రాల్లో ఆందోళన నిర్వహించి ఈ పోరాటాన్ని దేశవ్యాప్తంగా విస్తృతం చేస్తూ న్యాయ వ్యవస్థను, భారత రాజ్యాంగాన్ని దాడులకు పాల్పడే వ్యక్తులకు వ్యతిరేకంగా పోరాటాన్ని ఉద్ధృతం చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెస్ పి జిల్లా అధ్యక్షులు రావుగళ్ళ బాబు మాదిగ, ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్ పి రాష్ట్ర సీనియర్ నాయకులు బత్తిన సుధాకర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి పోతుగంటి కృష్ణ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు బక్కని రవి మాదిగ, బొర్ర రవి మాదిగ, విహెచ్పిఎస్ శ్రీనివాస చారి, కొత్తూరు రమేష్ మాదిగ, ఐత రమేష్ మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు జుట్టు సతీష్ మాదిగ, ములి మహేష్ మాదిగ, పోతుగంటి శ్రీకాంత్ మాదిగ, నాగభూషణ్ మాదిగ, కిన్నెరి రాజు మాదిగ, తుడుం శ్రీనివాస్ మాదిగ, అబ్బు రమేష్ మాదిగ, మహేష్ మాదిగ ఎమ్మెస్ ఎఫ్ , సింగ్గదాసరి నరేష్ మాదిగ, ప్రేమ్ కుమార్ మాదిగ, ఇంటికల రాజు మాదిగ, మహేందర్ మాదిగ, శ్రీను మాదిగ మహేష్ మాదిగ తదితరులందరూ పాలుగోన్నారు

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



## ఫార్మసీ డి విద్యార్థుల క్లినికల్ సెషన్లు ప్రభుత్వ మెడికల్ కాలేజ్‌లో ప్రారంభం



వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్ ), 13 అక్టోబర్ 2025.నర్సంపేట ప్రభుత్వ మెడికల్ కాలేజ్‌లో , చెన్నారావుపేట మండలం లో గల జయముఖి కాలేజీ ఫార్మసీ డి విద్యార్థులకు క్లినికల్ సెషన్లు ను తేది 13-10-2025 సోమవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ప్రిన్సిపాల్ డా.మోహన్ దాస్, సూపరింటెండెంట్ డా. కిషన్ ప్రారంభోత్సవం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, “ఫార్మసీ డి కోర్సులో క్లినికల్ ట్రైనింగ్ ఎంతో కీలకమైనదని , విద్యార్థులు వైద్యులతో కలిసి ఆసుపత్రిలో రోగుల సేవ చేయడం ద్వారా ప్రాక్టికల్ అనుభవాన్ని పొందుతారని , ఇది వారి భవిష్యత్ ఫార్మసీ కెరీర్‌కు దోహదం చేస్తుందని డా. మోహన్ దాస్ గారు తెలిపారు.విద్యార్థులు ఆసుపత్రుల విభాగాల్లో ప్రాక్టికల్‌గా విధులు నిర్వహిస్తూ, రోగులకు మెరుగైన ఔషధ సలహాలు ఇవ్వడం, రోగుల ఫార్మకథెరపీని విశ్లేషించడం, మరియు డ్రగ్ ఇంటరాక్షన్లపై అవగాహన పెంచుకోవడం వంటి అంశాల్లో శిక్షణ జరుగుతాయని, కళాశాల జాయింట్ సెక్రటరీ శ్రీ టీ వీ ఆర్ ఎన్ రెడ్డి గారు తెలిపారు. ఈ కార్యక్రమం లో జయముఖి కళాశాల జాయింట్ సెక్రటరీ శ్రీ టి వి ఆర్ ఎన్ రెడ్డి , కళాశాల ట్రీషర్ శ్రీ జి .శంకర్ రెడ్డి, జయముఖి కళాశాల ఫార్మసీ ప్రిన్సిపాల్ డా. వాసుదేవ మూర్తి, డా. అనిల్,అధ్యాపకులు, వైద్యులు మరియు ఇతర ఆరోగ్య రంగ సిబ్బంది కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## రహదారిపై గుంతలు పూడ్చివేత.



జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 13 (ప్రజా గొంతుక):జోగులాంబ గద్వాల జిల్లా కె.టి. దొడ్డి మండలంలోని నందిన్నె గ్రామంలో గద్వాల - రాయిచూరు అంతరాష్ట్ర రహదారిపై ఏర్పడిన గుంతల సమస్య తీవ్రంగా ఉండడంతో నడిగడ్డ హక్కుల పోరాట సమితి గ్రామ నాయకు డు వన్నప్ప స్పందించి స్వంత ఖర్చులతో మట్టిని వేయించి ఉదారతను చాటుకు న్నారు. కురిసిన వర్షానికి రోడ్లు గుంత లమయం కావడంతో నిత్యం వాహన దారులకు అనేక రకాలుగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఇబ్బందులు తలెత్తకుండా నందిన్నె గ్రామంలో రోడ్లపై ఉన్న గుంతలను ట్రాక్టర్ల ద్వారా మట్టిని వేయించి చదును చేయించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి నాయకులు తిమ్మప్ప,వీరన్న తదితరులు పాల్గొ న్నారు.

## దేవేందర్ నగర్ లో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభం




కుత్బుల్లాపూర్ అక్టోబర్ 13 ( ప్రజా గొంతుక )కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని 125 డివిజన్ గాజులరామారం పరిధిలోని దేవేందర్ నగర్ మైనారిటీ నాయకులు ఆఫ్జల్ ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి చేతులమీదుగా ప్రారంభించారు.

అనంతరం నిర్వహించిన ఓటు చోర్ సంతకాల సేకరణలో కార్యక్రమంలో పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.... ప్రజాస్వామ్యాన్ని కాపాడటం ఎన్నికల పారదర్శకతను స్థాపించటం కాంగ్రెస్ పార్టీ యొక్క ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. ప్రతి ఓటు పవిత్రం ప్రతి వ్యక్తి ఓటు హక్కు రక్షించటం మన బాధ్యత” అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సిద్దనోళ్ల సంజీవరెడ్డి, రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు గంగుల అంజలి యాదవ్, డివిజన్ అధ్యక్షులు ఎండి లాయక్, అలేటి శ్రీనివాస్ రావు, శ్రీనివాస్ రావు ,అజయ్, షఫీ, గఫ్ఫార్, రెహానా బేగమ్, కౌసల్య, అజామ్, జమీర్, మహేష్, కాజా, రవి చారి, తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.



## -జర్నలిస్టులకు అండగా ఉంటా.

-వారి కష్టాలను నా కష్టాలుగా బావిస్తా..ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 13 (ప్రజా గొంతుక): జోగులాంబ గద్వాల జిల్లా నూతన ప్రెస్ క్లబ్ హడక్ కమీటీ ఎన్నికైన సందర్భంగా కమిటి సభ్యులు అందరు గౌరవ గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డిని కలిశారు..ఈ సందర్భంగా హడక్ కమిటీలో ఎన్నికైన సభ్యులు శ్రీనివాస్,గొకరన్న,లోకేష్,రాఘువా బంగారు,ముస్తఫా లను ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి సన్మానించారు..అలాగే కమిటి సభ్యులతో పాటు పలువురు జర్నలిస్టులందురూ ఎమ్మెల్యేను సన్నానించి వారి సమస్యలను ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డికి విన్నవిం చారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లడుతూ జర్నలిస్టులకు అన్నివిధాలా నా సహాయ,సహకారాలు ఉంటాయని ప్రస్తుతం గద్వాల జర్నలిస్టులకు ఉన్న ప్రధాన ఇండ్ల సమస్య తీర్చడానికి కృషీ చేస్తనని ఎమ్మెల్యే తెలిపారు.



## సిద్ధార్థ నగర్ నూతన అధ్యక్షులుగా దినేష్ ను అభినందించిన గాలిసంపత్‌యాదవ్

మేడ్చల్ ప్రజా గొంతుక ప్రతినిధి దమ్మాయిగూడ మున్సిపాలిటీలోని సిద్ధార్థ నగర్ ఫేస్ -?? నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది.ఈ యొక్క నూతన కమిటీ అధ్యక్షులుగా-దినేష్, ప్రధాన కార్యదర్శి-శ్రీ రామ్మూర్తి, కోశాధికారి-విజయకుమార్ (ఎయిర్ ఫోర్స్) ఉపాధ్యక్షులను, కార్యదర్శులను, పూర్తి కమిటీని నియమించబడిన సందర్భంగా! మేడ్చల్ జిల్లా బిజెపి సీనియర్ నాయకులు గాలి సంపత్ యాదవ్, దమ్మాయిగూడ బిజెపి అధ్యక్షులు తోట నరేష్ పటేల్, ఉపాధ్యక్షులు బిలకంటి ధర్మేందర్ గుప్తా, కార్యదర్శి దాసరి సురేందర్ రెడ్డి, హితేంద్రా.తదితరలు దమ్మాయిగూడ బిజెపి శ్రేణులు వారికి ఘనంగా శాలువాతో సత్కరించి నూతన కమిటీ సభ్యులందరికి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాలనీ కమిటీ సభ్యులతో పాటు కాలనీ వాసులు తదితరులు పాల్గొనడం జరిగింది.



## మిరప రైతన్నల కష్టాలు.వర్షపు నీరుతో మునిగిన మిర్చి

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలం పినపాక ప్రజా గొంతుక న్యూస్ అక్టోబర్/13 గ్రామంలో పంటలు ప్రభుత్వం ఆదుకోవాలని రైతుల వేడుకోలు రైతులను వరుణుడు విడిచిపెట్టడం లేదు. ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలు అన్నదాతల కళ్లలో నీళు తెప్పిస్తున్నాయి. పినపాక మండల పరిధిలోని వెంకట్రావుపేట, చింతలబయ్యారం, సింగిరెడ్డిపల్లి తదితర గ్రామాల్లో కురిసిన వర్షాల ప్రభావంతో మిరప పంట తీవ్రంగా దెబ్బతింది.పంటలు ఏపుగా ఎదిగే దశలో ఉన్న సమయంలో భారీ వర్షాలు కురవడంతో పంట నష్టపోయామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చేలల్లో వర్షపు నీరు నిలిచి మిరప కుళ్లిపోతోందని, ఈ స్థితిలో మరో రెండు రోజులు వర్షాలు కురిస్తే వైరస్ వ్యాధులు మరింతగా వ్యాపించే అవకాశం ఉందని రైతులు భయపడుతున్నారు.గతేడాది గిట్టుబాటు ధర లేకపోవడం, తెగుళ్లతో ఇబ్బందులు ఎదుర్కోవడం వలన అప్పుల్లో కూరుకుపోయామని రైతులు చెబుతున్నారు. ఈసారి మంచి పంట వస్తే అప్పులు తీర్చుకుందామని ఆశపడ్డా, వరుణుడి ఆగ్రహంతో మళ్లీ ఆ ఆశలు నీరసించాయని వారు వాపోతున్నారు.భారీ వర్షాల కారణంగా మిరప పంటలు నీటమునిగి కుళ్లిపోతున్న నేపథ్యంలో వ్యవసాయ శాఖ తక్షణమే పరిశీలించి నష్టాన్ని అంచనా వేసి, రైతులకు తగిన నష్టపరిహారం అందించాలని రైతులు ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు.



## మిరప రైతన్నల కష్టాలు.వర్షపు నీరుతో మునిగిన మిర్చి

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలం పినపాక ప్రజా గొంతుక న్యూస్ అక్టోబర్/13 గ్రామంలో పంటలు ప్రభుత్వం ఆదుకోవాలని రైతుల వేడుకోలు రైతులను వరుణుడు విడిచిపెట్టడం లేదు. ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలు అన్నదాతల కళ్లలో నీళు తెప్పిస్తున్నాయి. పినపాక మండల పరిధిలోని వెంకట్రావుపేట, చింతలబయ్యారం, సింగిరెడ్డిపల్లి తదితర గ్రామాల్లో కురిసిన వర్షాల ప్రభావంతో మిరప పంట తీవ్రంగా దెబ్బతింది.పంటలు ఏపుగా ఎదిగే దశలో ఉన్న సమయంలో భారీ వర్షాలు కురవడంతో పంట నష్టపోయామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చేలల్లో వర్షపు నీరు నిలిచి మిరప కుళ్లిపోతోందని, ఈ స్థితిలో మరో రెండు రోజులు వర్షాలు కురిస్తే వైరస్ వ్యాధులు మరింతగా వ్యాపించే అవకాశం ఉందని రైతులు భయపడుతున్నారు.గతేడాది గిట్టుబాటు ధర లేకపోవడం, తెగుళ్లతో ఇబ్బందులు ఎదుర్కోవడం వలన అప్పుల్లో కూరుకుపోయామని రైతులు చెబుతున్నారు. ఈసారి మంచి పంట వస్తే అప్పులు తీర్చుకుందామని ఆశపడ్డా, వరుణుడి ఆగ్రహంతో మళ్లీ ఆ ఆశలు నీరసించాయని వారు వాపోతున్నారు.భారీ వర్షాల కారణంగా మిరప పంటలు నీటమునిగి కుళ్లిపోతున్న నేపథ్యంలో వ్యవసాయ శాఖ తక్షణమే పరిశీలించి నష్టాన్ని అంచనా వేసి, రైతులకు తగిన నష్టపరిహారం అందించాలని రైతులు ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు.



## పుస్తకావిష్కరణకు జడ్జిని ఆహ్వానించిన రామకోటి సంస్థ

గజ్వేల్ అక్టోబర్ 13 ( ప్రజా గొంతుక ) భద్రాచల దేవస్థానం అందించిన శ్రీరామరక్ష స్తోత్ర పుస్తకాన్ని సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలోని శ్రీరామకోటి భక్త సమాజం ధార్మిక సేవా సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం నాడు సరస్వతీ శిశు మందిర్ లో గజ్వేల్ జడ్జి స్వాతి గౌడ్ చేతులమీదుగా ఆవిష్కరణ ఉంటుందని సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు తెలిపారు. అనంతరం తెలంగాణ వ్యాప్తంగా ఉన్న రామకోటి లిఖిత భక్తులకు ఉచితంగా అందజేయనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో సామాజిక సంస్థ రాష్ట్ర అధ్యక్షులు ఆకుల నరేష్ బాబు పాల్గొన్నారు.



## చిన్ననాటి మిత్రునికి ఆర్థిక చేయూత

ప్రజా గొంతుక ప్రతినిధి / శాయంపేట (అక్టోబర్ 13) :హనుమకొండ జిల్లా శాయంపేట మండలంలో పెద్దకోడేపాక గ్రామంలో రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన వ్యక్తికి స్నేహితులు ఆపన్న హస్తం అందించారు. ఆపదలో మేమున్నాం మిత్రమా అని ఆర్థిక సాయం చేసి ఆదుకున్నారు. కేవలం ఆనందాలు పంచుకోవడమే కాదు కష్టాన్ని కూడా పంచుకునే వారే స్నేహితులు అని నిరూపిస్తున్నారు పెద్దకోడెపాక గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1995-96 బ్యాచ్ కి చెందిన రాజోజు రామచంద్రాచారి నెలరోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాల పాలై ఆసుపత్రి పాలయ్యారు. ఆయన పరిస్థితి ఆర్థికంగా చాలా దీనావస్థలో ఉంది. ఈ విషయం తెలుసుకున్న తనతో చదువుకున్న మిత్రులందరూ “ఆపదలో మేమున్నాం..” అంటూ తన వైద్య ఖర్చుల నిమిత్తం రూ.40 వేలు రాజోజు రామచంద్ర చారి కుటుంబానికి అంద జేశారు. ప్రార్థించే పెదవుల కన్నా సాయం చేసే చేతులు మిన్న అంటూ స్నేహమంటే కలిసి నవ్వుకోవడమే కాదు ఆపదలో ఉన్నప్పుడు ఆదుకోవడం అని నిరూపించినందుకు మిత్రులందరికీ రామచంద్ర చారి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్న మహేందర్, బుస్స శ్రీనివాస్, ఏదుల మనోహర్ , డి.సంజీవరావు, పైండ్ల శంకర్ ఐలి సురేందర్, కోకిల బిక్షపతి, కోగిల చంద్రమౌళి, బత్తుల వీరభద్రమ్ తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
మంగళవారం14అక్టోబర్2025



# బీసీ హక్కులకై పోరాటం.. పల్నాటి యాదయ్య

బీసీలకు 42 శాతం రిజ పల్నాటి యాదయ్యర్వేషన్ కేంద్ర ప్రభుత్వం కల్పించాలని డిమాండ్.. పల్నాటి యాదయ్య (ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం అక్టోబర్ 13:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలో.. బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర సమావేశంలో పల్నాటి యాదయ్య మాట్లాడుతూ... బీసీలకు 42% రిజర్వేషన్ కేంద్ర ప్రభుత్వం కల్పించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 15వ తేదీన శంషాబాద్ లో నిరసన కార్యక్రమం చేయబోతున్నట్టుగా తెలియజేశారు ఈ యొక్క నిరసన కార్యక్రమానికి సిపిఐ పార్టీ ప్రజా ప్రతినిధులందరూ బీసీ సంఘాల నాయకులు ప్రతి ఒక్కరూ పాల్గొని ఈ యొక్క నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలియజేశారు



# చండీగఢ్ డిజిపిని సర్వీసు నుంచి రిమూవ్ చేసి అరెస్టు చేయాలి.

గండీడ్ అక్టోబర్ 13 ప్రజా గొంతుక న్యూస్ మహబూబ్ నగర్ జిల్లా గండీడ్ మండల కేంద్రంలో ప్రెస్ మీట్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఉమ్మడి పాలమూరు జిల్లా అంబేద్కర్ సంఘం అధ్యక్షులు పగిడ్యాల్ బోరు కృష్ణయ్య. మాట్లాడుతూ చండీగఢ్ రాష్ట్రంలో ఈ నెల 7 తారీఖు రోజు తెలుగు రాష్ట్రానికి చెందిన ఐపీఎస్ అధికారి పూరణ్ కుమార్ గారి పైన పై స్థాయి అధికారులు డీజీపీ మరియు ఇతర అధికారులు ఇతనిపై కుల వివక్షతో అవమానం చేయడం వలన మానసిక క్షోభకు గురై తన సర్వీస్ రివాల్వర్ తో కాల్చుకొని ఆత్మహత్య చేసుకోవడం జరిగింది. దేశంలో కుల వివక్ష రోజు రోజుకు ఎక్కువగా అవుతుంది. సమాజంలో దళితులు ఒక ఉన్నతమైన స్థానంలో ఉన్న ఒక ఆఫీసర్ గా ఉన్న ఆధిపత్య వర్గాల ఆఫీసర్ల వలన ఎంతోమంది ఇబ్బంది పడుతున్నారు. ఏది ఏమైనా పూరన్ కుమార్ ఐపీఎస్ చావుకు కారణమైన చండీగఢ్ డిజిపి మరియు ఇతర అధికారులను సర్వీస్ నుంచి తొలగించి వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి రిమాండ్ చేయాలని అంబేద్కర్ సంఘం ఇతర ప్రజాసంఘాల తరపున డిమాండ్ చేస్తున్నాము. కార్యక్రమంలో కప్లాపూర్ మాజీ ఎంపిటిసి ఎం.ఆశన్న ఉమ్మడి పాలమూరు జిల్లా అంబేద్కర్ సంఘం అధ్యక్షులు పగిడ్యాల్ బోరు కృష్ణయ్య, గండీడ్ మండల అంబేద్కర్ సంఘం అధ్యక్షులు హస్నాబాద్ వెంకటయ్య మండల ఎంఆర్పిఎస్ అధికార ప్రతినిధి రంగారెడ్డిపల్లి జె.వివేకనంద్, చిట్లపల్లి మల్కయ్య, చెక్క నర్సింలు, పెద్ద హనుమయ్య, హస్నాబాద్ చంద్రయ్య,అశోక్, గుముడాల నరసయ్య, కొమ్ము మల్లయ్య, వేపూరి నర్సింలు, సోలాపూర్ బాలయ్య, వేపూరి వెంకటయ్య, ఈశ్వర్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు క్రీడా సామాగ్రి పంపిణీ

చౌటుప్పల్ (ప్రజా గొంతుక న్యూస్) విద్యార్థులు చదువుతోపాటు వివిధ రకాల పోటీల్లో రాణించాలంటే లక్ష్య సాధనతో పాటు నిరంతర కృషి చేయాలని చింతలగూడెం మాజీ ఉపసర్పంచ్ ముస్కు అంజిరెడ్డి అన్నారు, చింతలగూడెం ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు, ఆట వస్తువులు క్రికెట్ బ్యాట్,చెస్ బోర్డ్స్, ఫుట్బాల్ ,రింగ్ బాల్స్, వాలీబాల్స్, వివిధ రకాల ఆట వస్తువులు చింతలగూడెం మాజీ ఉపసర్పంచ్ ముస్కు అంజిరెడ్డి, చేతుల మీదుగా విద్యార్థులకు పంపిణీ చేశారు, అనంతరం వారు మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులు సమాజ నిర్మాణంలో విద్యార్థుల పాత్ర ఎంత ఉంటుందని అన్నారు, విద్యార్థులు బాగా చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బొమ్మ కంటి కిషోర్, ఎర్నం శీను, ప్రధానోపాధ్యాయులు, విద్యార్థులు, పాల్గొన్నారు.,



# కొండగట్టు ఆంజనేయ స్వామి హుండీ లెక్కింపు

ప్రజా గొంతుక / మల్యాల అక్టోబర్13 జగిత్యాల జిల్లా, మల్యాల మండలం, కొండగట్టు శ్రీ వెంకట ఆంజనేయస్వామి వారి దేవస్థానంలో హుండీల లెక్కింపు ప్రక్రియ సోమవారం జరిగింది. దేవస్థానం కార్యనిర్వహణాధికారి (ఈవో) శ్రీ టి. శ్రీకాంత్ రావు పర్యవేక్షణలో, శ్రీ వెంకట ఆంజనేయస్వామి సేవా ట్రస్టు, కరీంనగర్ వారిచే (12) హుండీలను (81) రోజులకు గాను విప్పి లెక్కించగా, దేవస్థానానికి రూ. 01,08,72,591/- (కోటి ఎనిమిది లక్షల డెబ్బై రెండు వేల ఐదు వందల తొంబై ఒకటి రూపాయలు) ఆదాయం వచ్చినట్లు ఈవో తెలిపారు.హుండీ లెక్కింపు సందర్భంగా వచ్చిన మిశ్రమ వెండి, బంగారాన్ని తూకం వేసి సీల్ చేయగా, హుండీలో ప్రదర్శించబడిన 55 వోట్ల కాన్స్ కూడా లభ్యమైందిహుండీల లెక్కింపును శ్రీమతి ఎన్. సునీత సుహాని (కమిషనర్, దేవాదాయ శాఖ, కరీంనగర్), రాజమౌళి (పరిశీలకులు, దేవాదాయ శాఖ), రాజు (జగిత్యాల డివిజన్ గార్డు) పర్యవేక్షించారు. సునీల్ కుమార్ (నోడల్ అధికారి), సుందరి మాధురవాణి (ఉప ఖజానా అధికారి), రామకృష్ణ (ఆలయ ప్రధాన అర్చకులు), రఘు (ఆలయ సిబ్బంది), వి.వి.ఎస్.ఎన్., మహాకానిశెట్టిఅనబిల్, చెర్నాగౌడ్ (బ్యాంకు సిబ్బంది) మరియు పలువురు సిబ్బంది పాల్గొన్నారు



# చల్మారెడ్డి గూడెం స్కూల్ లో పోషణ అభియాన్ కార్యక్రమం

నల్గొండ జిల్లా ప్రతినిధి/ షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: అక్టోబర్:13పోషణ అభియాన్ మాస ఉత్సవాల్లో భాగంగా ఈరోజు జడ్పీహెచ్ చలమారెడ్డి గూడెం పాఠశాల యందు అంగన్వాడి సూపర్వైజర్ సరిత అధ్యక్షతన పోషణ అభియాన్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రకాష్ మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యం అని ఆరోగ్యాన్ని అందరూ కాపాడుకోవాలని ఆకుకూరలు,త ృణ ధాన్యాలు, వాడుతూ ప్రక ృతిలో లభించే సీజనల్ పండ్లను తింటూ... విద్యార్థులు ఇప్పటినుండే వారి యొక్క ఆరోగ్యానికి బంగారు బాటలు వేసుకోవాలని కోరారు... ఆకుకూరలతోటి ఆరోగ్యం ఎంతో మెరుగ్గా ఉంటుందని అన్నారు..ఈ కార్యక్రమంలో వివిధ రకాల పండ్లు కూరగాయలు ఆకుకూరలు త ృణధాన్యాలను ప్రదర్శించడం జరిగింది... ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు శ్రీదేవి, విజయ,శ్రీదేవి చలమారెడ్డి గూడెం ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు



# మృతి చెందిన విద్యార్థి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన కళాశాల సిబ్బంది

ప్రజా గొంతుక ప్రతినిధి / నర్సంపేట /శాయంపేట/ (అక్టోబర్ 13):గవర్నమెంట్ జూనియర్ కాలేజ్‌లో ఇంటర్మీడియట్ బైపిసి ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థి జాన్ వర్షిత్ అనారోగ్యంతో చికిత్స పొందుతూ తాజాగా కన్నుమూశాడు. ఈ సంఘటనతో కళాశాల వాతావరణం విషాదంలో మునిగిపోయింది.వారి కుటుంబం ఆర్థికంగా బలహీనంగా ఉందని తెలుసుకున్న కళాశాల సిబ్బంది మానవతా ద ృష్టితో ముందుకు వచ్చారు. ప్రిన్సిపల్ సంపత్‌కుమార్ సార్ ఆధ్వర్యంలో, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ శనిగరపు సురేందర్ సమన్వయంతో సిబ్బంది సొంతంగా నిధులు సేకరించి, జాన్ వర్షిత్ కుటుంబానికి రూ.15,000 ఆర్థిక సాయం అందజేశారు.ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ %--"మా విద్యార్థి వర్షిత్ మ ృతి కళాశాల మొత్తాన్ని విషాదంలో ముంచింది. అతని కుటుంబానికి చిన్న సహాయం అయినా చేయడం మన మానవతా బాధ్యత" అని తెలిపారు.సిబ్బంది, విద్యార్థులు వర్షిత్ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

# ఇరుగు లేనినా కు జన్మదిన శుభాకాంక్షలు



ప్రజా గొంతుక న్యూస్ //మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు మధిర మండల పరిధిలో గల వంగవీడు గ్రామం స్థానిక ఎస్సీ కాలనీకి చెందిన ప్రజా గొంతుక న్యూస్ రిపోర్టర్ ఇరుగు పుల్లారావు - కవిత దంపతుల గారాలపట్టి లెనినా జన్మదిన వేడుకలను వారి గ ృహమునందు కుటుంబ సభ్యుల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మన సాక్షి గొంతుక న్యూస్ మధిర ఆర్సి ఇంచార్జ్ మంద అశోక్ దర్శి రమేష్-రాజేశ్వరి దంపతులు, చెరుకూరి సురేష్ సోలోమి దంపతులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రయివేట్ పాఠశాలలసమస్యలపరిష్కారానికికృషిచేస్తాను

-రాష్ట్ర ఉన్నత విద్యా మండలి వైస్ చైర్మన్ ఇటికాల పురుషోత్తం హైదరాబాద్ అక్టోబర్ 13 ( ప్రజా గొంతుక ) తెలంగాణ రాష్టంలో ప్రైవేట్ పాఠశాలలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం ద ృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే దిశగా క ృషి చేస్తానని రాష్ట్ర ఉన్నత విద్యా మండలి వైస్ చైర్మన్ ఇటికాల పురుషోత్తం హామీనిచ్చారు. పంజాగుట్టలోని బి పి ఆర్ విటల్ ఆడిటోరియంలో జరిగిన ట్రస్మా రాష్ట్ర కార్యవర్గ సమావేశం, రాష్ట్రస్థాయి అవార్డులు ప్రధానోత్సవ కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ఉన్నత విద్యా మండలి వైస్ చైర్మన్ ఇటికాల పురుషోత్తం పాల్గొన్నారు. రాష్ట్ర కార్యవర్గ సమావేశానికి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ శివరాత్రి యాదగిరి అధ్యక్షత వహించి సమావేశాన్ని అధ్యంతం ఉత్సాహంగా సమావేశాన్ని కొనసాగించారు. మొదటగా రాష్ట్ర కార్యవర్గ సమావేశం నిర్వహించుకున్నారు.



ఈ కార్యవర్గ సమావేశంలో అన్ని జిల్లాల నుండి వచ్చిన జిల్లా అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు , కోశాధికారులు వారి జిల్లాలో గల సమస్యలను రాష్ట్ర కార్యవర్గం దృష్టికి తీసుకువచ్చారు.దీనికి రాష్ట్ర పదాధికారులు సమస్యలను అధికారుల ద ృష్టికి తీసుకెళ్లి ప్రభుత్వం ద ృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారం దిశగా క ృషి చేస్తామని తెలిపారు.రాష్ట్ర కార్యవర్గ సమావేశం నిర?యం వేరకు ప్రధాన కార్యదర్శి ఐ.వి.రమణారావు సరైన సమయం కేటాయించకపోవడం కారణంగా వారు ఆ బాధ్యతల నుంచి తప్పుకుంటున్నారని ఖమ్మం జిల్లా అధ్యక్షులు కాంతారావు ప్రకటించి సమయం ఇచ్చి సంఘాన్ని ముందుకు తీసుకుపోయే వారికి ప్రధాన కార్యదర్శి గా అవకాశం ఇవ్వాల్సిందిగా కోరగా రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కార్యదర్శి అయినటువంటి ఎన్ వెంకటేశ్వరరావుని ప్రధాన కార్యదర్శిగా , ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుండి సిరిపురం సత్యనారాయణని, చీఫ్ అడ్వైజర్ గా, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నుండి వడ్నాల శ్రీనివాస్ ను, ఎగ్జిక్యూటివ్ సెక్రటరీగా, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుండి తుమ్మలపల్లి ప్రసాద్ ను, రాష్ట్ర కోఆర్డినేటర్ గా ,మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా నుండి బోసాని బాలరాజు ను రాష్ట్ర మీడియా సెల్ కన్వీనర్ గా అదనపు బాధ్యతలు ఇస్తూ రాష్ట్ర కార్యవర్గంలో తీర్మానం చేసి ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో ప్రతినెల జిల్లాల వారీగా టీచర్స్ ట్రైనింగ్ విద్యార్థులకు మోటివేషన్ క్లాసెస్,పేరెంట్స్ ట్రైనింగ్ కూడా ఇవ్వాలని తీర్మానం చేశారు.తదనంతరం రాష్ట్రస్థాయి అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమం ముఖ్య అతిథి ఇటికాల పురుషోత్తం చేతుల మీదుగా రాష్ట్ర నలుమూలల నుండి విచ్చేసిన 303 మంది అవార్డు గ్రహీతలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు డాక్టర్ యాదగిరి శేఖర్ రావు , ప్రధాన కార్యదర్శి ఎన్ వెంకటేశ్వరరావు, కోశాధికారి ఎస్ జయ సింహ గౌడ్, ఫైనాన్స్ సెక్రటరీ రాపోలు విష?వర్ధన్ రావు, సీనియర్ కరస్పాండెంట్,రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పెద్దపల్లి కిషన్ రావు, అన్ని జిల్లాల అధ్యక్ష కార్యదర్శులు, కోశాధికారులు ,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాల్గొని కార్యవర్గ సమావేశాన్ని మరియు అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# సుప్రీంకోర్టు సిజెఐ పైన దాడి చేసిన వ్యక్తి పైన దేశద్రోహం కేసు నమోదు చేసి అరెస్టు చేయాలి

సిజెఐ పై జరిగిన దాడికీ నిరసనగా ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ ముట్టడి ముఖ్య అతిథి బిర్రు మహేందర్ మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్చార్జ్ చౌటుప్పల్: (ప్రజా గొంతుక న్యూస్)




సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయి గారి పైన దాడి చేసిన రాకేష్ కిషోర్ పైన దేశద్రోహం కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి మరియు అనుబంధ సంఘాల యాదాద్రి భువనగిరి జిల్లా ఇన్చార్జ్ బిర్రు మహేందరర్ మాదిగ డిమాండ్ చేశారు సోమవారం రోజు ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి మరియు అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో పద్మశ్రీ మందకృష? మాదిగ పిలుపు మేరకు యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమం ధర్నా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు దుబ్బ రామకృష? మాదిగ అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా ఇన్చార్జి బిర్రు మహేందర్ మాదిగ మాట్లాడుతూ జస్టిస్ బి ఆర్ గవాయి మీద కోర్టులో జరిగిన దాడిని కేవలం అది ఆయన మీద జరిగిన దాడిగా కాకుండా యావత్తు భారతదేశంలో ఉన్న దళితుల మీద జరిగిన దాడిగా భారత రాజ్యాంగం మీద జరిగిన దాడిగా ఈ భారత దేశ న్యాయ వ్యవస్థ మీద జరిగిన దాడిగా చూస్తున్నట్టు ఆయన తెలిపారు. సిజెఐ పై దాడి చేసిన రాకేష్ కిషోర్ అనే లాయర్ కుల దురాహంకారంతోనే దాడి చేశాడని అది వ్యక్తిగత కక్షతోనే దాడి చేశాడని అర్థమవుతుందని అన్నారు. దానికి ఉదాహరణగా జస్టిస్ గవాయి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి అయిన తర్వాత ఎస్సీ ఎస్టీ బీసీలకు అనుకూలంగా మాట్లాడటానికి సుప్రీంకోర్టు మొదలుకుంటే జిల్లా కోర్టుల వరకు ఎస్సీ ఎస్టీ బీసీలకు రిజర్వేషన్లు ఉండాలని ఆయన పలుమార్లు మాట్లాడడాన్ని జీరి?ంచుకోలేకనే అగ్రకులాలలోని కొంతమంది న్యాయవాదులు ఇలా కుల దురాహంకారంతో దాడులకు తెగపడ్డారని ఇది ఒక ఉదాహరణగా మనం చెప్పుకోవచ్చని.దేవుడు విషయంలోనే గవాయి తప్పుగా మాట్లాడారని అంటున్న లాయర్ అదే సుప్రీంకోర్టులో రామ మందిరం విషయంలో ఆనాడు తీర్పునిచ్చే న్యాయమూర్తులలో నలుగురు ఏ ధర్మం గురించి అయితే చెబుతున్నారో ఆ ధర్మంను అనుసరించే వారే అప్పుడు న్యాయమూర్తులుగా ఉన్నారని అప్పుడు రాముడు ఇక్కడే జన్మించాడా అందుకు తగిన ఆధారాలు ఉన్నాయని ఆ యొక్క న్యాయమూర్తులు అడిగినప్పుడు అది కూడా దేవుడి విషయమే కాబట్టి మరి అప్పుడు ఎందుకు రామ మందిరం విషయంలో వాదించే లాయర్లు ఆ న్యాయవాదుల మీద దాడి చేయలేదో ఇప్పుడు మాత్రమే గవాయి గారి మీద దాడి ఎందుకు చేశారో సమాజంలో ఉన్న దళితులందరూ మరియు మేధావులందరూ గమనిస్తున్నారని తెలిపారు. ఇప్పటికైనా ఈ కుల దురాహంకారాలు మానుకొని దళితుల మీద దాడులు చేసుడు మానుకోవాలని హితవు పలికారు.ఇప్పటికైనా ఇలాంటి దాడులు ఆపకపోతే భవిష్యత్తులో పద్మశ్రీ మందకృష? మాదిగ నాయకత్వంలో దేశంలో ఉన్న దళితులను అందర్నీ ఏకం చేసి దేశవ్యాప్త ఉద్యమాలకు శ్రీకారం చుడుతామని హెచ్చరించారు.అనంతరం సుప్రీంకోర్టులో సీజేఐ మీద దాడి చేసిన వ్యక్తి పైన దేశద్రోహం కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని మరియు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇలాంటి దాడులు మళ్లీ పునరావృతం కాకుండా ఉండడం కోసం బలమైన చట్టాలు తేవాలని విజ్ఞప్తితో కూడిన వినతి పత్రాన్ని హనుమకొండ జిల్లా కలెక్టర్ హనుమంతు రావ్ కి ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలోఎమ్మెస్పి జిల్లా అధ్యక్షుడు నల్ల చంద్ర స్వామి మాదిగ ,ఎమ్మార్పియస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఇటుకల దేవేందర్ మాదిగ,ఎమ్మార్పియస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ లింగ స్వామి మాదిగ,ఎమ్మెస్పీ సీనియర్ నాయకులు దుబ్బ దానయ్య మాదిగ ,ఆలేరు వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ చిలుకు కిష్టయ్య మాదిగ,ఎమ్మార్పియస్ ఎంఎస్పీ వి ఎచ్ పియస్ నాయకులు సోలిపేట రామ స్వామి మాదిగ,బండారు శివశంకర్ మాదిగ,కందుల నర్సింగ్ రావ్ మాదిగ, కోట ఉపేందర్ మాదిగ, పాముకుంట్ల బస్వయ్య మాదిగ,గురుకు యాదగిరి మాదిగ, మైలారం జంగయ్య మాదిగ,పుల్లూరి రవి కుమార్ మాదిగ,కోళ్ల జహంగీర్ మాదిగ,చీమకాండ్ల శ్రీనివాస్ మాదిగ, ఎడ్ల లింగ స్వామి మాదిగ, కేశవులు మాదిగ, కంతి సాయి కుమార్ మాదిగ,బొర్ర నర్సింహ్మా మాదిగ లతో పాటు ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి అనుబంధం సంఘాల నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.సామాజిక ఉద్యమ నమస్సులతో బిర్రు మహేందర్ మాదిగ ఎమ్ఆర్పిఎస్ జిల్లా ఇంచార్జీయాదాద్రి భువనగిరి జిల్లా తదితరులు పాల్గొన్నారు.



## ట్రస్మా రాష్ట్ర మీడియా సెల్ కన్వీనర్ గా బోసాని బాలరాజు

కుత్బుల్లాపూర్ అక్టోబర్ 13 ( ప్రజా గొంతుక ) కుత్బుల్లాపూర్ ట్రస్మా రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ, రాష్ట్ర మీడియా సెల్ కన్వీనర్ గా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం వల్లభాయ్ పటేల్ నగర్ కు చెందిన ఏ.వి.యం హై స్కూల్ పాఠశాల కరస్పాండెంట్ బోసాని బాలరాజుకు స్టేట్ లెవెల్ మెంటార్ అవార్డును ముఖ్య అతిథి తెలంగాణ ఉన్నత విద్యా మండలి వైస్ చైర్మన్ ఇటికాల పురుషోత్తం ,రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ శివరాత్రి యాదగిరి, రాష్ట్ర గౌరవ అధ్యక్షులు డాక్టర్ యాదగిరి శేఖర్ రావుల చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు.ఈ సందర్భంగా తనకు రాష్ట్ర మీడియా సెల్ పదవి అప్పగించినందుకు రాష్ట్ర ప్రతినిధులకు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.



## మృతుని కుటుంబానికి అండగా ఉంటాం

గుండెపోటుతో మృతి చెందిన గజ్జి వెంకటయ్య కుటుంబానికి అండగా ఉంటూ వారి యొక్క పిల్లల చదువులకు సహకరిస్తాం.ప్రైమరీ ఎడ్యుకేషన్ న్యూ రవీంద్ర భారతి పాఠశాలలో ఉచితంగా అడ్మిషన్ ఇచ్చి చదివిస్తాం.పరిగి నియోజకవర్గ పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ఘనపూర్ రాఘవేందర్ గౌడ్.కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల పరిధిలోని ఘనపూర్ గ్రామానికి చెందిన గజ్జి వెంకటయ్య ఇటీవలనే గుండెపోటుతో మృతి చెందడం జరిగింది.ఆ కుటుంబ సభ్యుల్ని పరామర్శించిన ఘనపూర్ రాఘవేందర్ గౌడ్ వారి కుటుంబ సభ్యులకు భరోసా కల్పిస్తూ ఈ సందర్భంగా మాట్లాడారు.గజ్జి వెంకటయ్య ఈ మధ్యలో ఎన్ని నిర్మాణంలో 15 లక్షలు అప్పులు చేసి గుండే ఫోటు తొ మృతి చెందడం చాలా బాధాకరం అన్నారు.ఆ కుటుంబ సభ్యులకు ఇద్దరు కుమారులకు చదువు మరియు చదువుపై ఖర్చు భరిస్తామని మాట్లాడారు. భవిష్యత్తులో ఏలాంటి సాయ సహకారాలు అవసరం ఉన్న మేము అందిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో గజ్జి రాముల సెట్, చెన్నయ్య,బాలయ్య,మాసయ్య, బాలచందర్,కేశవులు,మల్లేష్, చంద్రయ్య,గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.

## పంటలకు కనీస వ్యవసాయ మద్దత్తు ధర పోస్టర్ విడుదల



ప్రజాగొంతుక. న్యూస్ ప్రతినిధి. కామారెడ్డి. కరుణాకర్ సోమవారం జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ రాష్ట్ర వ్యవసాయ శాఖ రూపొందించిన కనీస మద్దతు ధరలు పోస్టర్ను విడుదల చేశారు. సంచాలకులు, మార్కెటింగ్ శాఖ హైదరాబాద్ వారు సరఫరా చేసిన %మీరా% ధరలు మరియు కాటన్ కాపాస్ కిసాన్ యాప్ కి సంబంధించిన కాటన్ ప్రొక్యూర్మెంట్ పోస్టర్ లను సోమవారం కలెక్టరేట్లో ఆవిష్కరించి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ వారు రూపొందించిన కనీస మద్దతు ధరలు పోస్టర్లను రైతులకు ఉపయోగం కోసం రిలీజ్ చేయడం జరిగిందని వీటిని జిల్లాలోని ప్రతీ వ్యవసాయ మార్కెట్ కమిటీ లకు సరఫరా చేయడం జరిగినది. ఇక్కడి నుండి గ్రామ పంచాయతీలకు, రైతు వేదికలకు, మండల ఆఫీసులకు సరఫరచేయడం జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెటింగ్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## క్రిప్టో కరెన్సీ కి సంబంధించిన ఇద్దరు వ్యక్తులు అరెస్టు




జగిత్యాల జిల్లా అక్టోబర్ 13 ప్రజా గొంతుక న్యూస్ జగిత్యాల జిల్లా టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు క్రిప్టో కరెన్సీ కి సంబంధించిన యూనిటీ మెటా ఫండ్ ప్రో లో పెట్టుబడి పెడితే అధిక లాభాలు వస్తాయని ఆశ చూపించి మోసం చేసిన ఇద్దరు నిందితులు వరాల వెంకటేశ్వరరావు నివాసం హైదరాబాద్ మరియు కస్తూరి శ్యాంసుందర్ నివాసం జగిత్యాల అను ఇద్దరు వ్యక్తుల్ని ఈరోజు అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించి నట్లు జగిత్యాల టౌన్ ఇన్స్పెక్టర్ పీ. కరుణాకర్ తెలియపరిచారు



## ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా వచ్చిన దరఖాస్తులను సత్వరంగా పరిష్కరించేందుకు సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని జిల్లా అదనపు కలెక్టర్ చందర్ నాయక్ వెల్లడి

ప్రజాగొంతుక. న్యూస్ ప్రతినిధి కామారెడ్డి. కరుణాకర్ సోమవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయం లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం ద్వారా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి తమ సమస్యల జిల్లా అదనపు కలెక్టర్ చందర్ నాయక్ వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..ప్రజలు తమ సమస్యలు పరిష్కారం అవుతాయని నమ్మకంతో ప్రజావాణి కార్యక్రమానికి వచ్చేసి అందజేసిన ఫిర్యాదులను క్షుణ?ంగా పరిశీలించి అర్హతల మేరకు వెంటనే పరిష్కరించే దిశగా అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. జిల్లాలో పరిష్కారం కోసం వచ్చేసిన ప్రజల నుండి మొత్తం 90 దరఖాస్తులు తీసుకున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో వార్తసింహారెడ్డి, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ రవితేజ, కలెక్టరేట్ ఏవో, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇండ్ల కు ఇసుక సకాలంలో అందించేలా చూడాలి..

మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ప్రజా గొంతుక //నర్సాపూర్//అక్టోబర్13// ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఆర్థిక భారాన్ని తగ్గించేందుకు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు టీజీఎండీసీ ఆధ్వర్యంలో నర్సాపూర్ మండలం మార్కెట్ కమిటీ వద్ద ఏర్పాటు చేసిన ఇసుక బజార్ను సోమవారం మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకుంటున్న లబ్ధిదారులకు ఉచితంగా ఇసుకను అందించడం జరుగుతుందన్నారు.నల్గొండ ప్రాంతం నుంచి ఇసుకను ఇక్కడికి తరలించడం జరుగుతుందని లబ్ధిదారులు కేవలం ఒక్క మెట్రిక్ టన్ను ఇసుకకు రవాణా చార్జి కింద 1200 చెల్లించి గ్రామ కార్యదర్శి ద్వారా టోకెన్ తీసుకొని వస్తే ఇసుకను ఇవ్వడం జరుగుతుందన్నారు.ఇసుక మాఫియాను తొలగించాలన్నదే ప్రభుత్వ ధ్యేయమని ఆయన తెలిపారు.మెదక్ జిల్లాకు 9వేల పైచిలుకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయ్యాయని ప్రస్తుతం వివిధ దశలలో ఇండ్ల నిర్మాణ పనులు జరుగుతున్నాయని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో నర్సాపూర్ ఆర్డీవో మహిపాల్ రెడ్డి,తాసిల్దార్ శ్రీనివాస్,టిఎస్ ఎండిసి అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

RNI:TGTEL/25/A1032
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
మంగళవారం14అక్టోబర్2025



# విద్యాశాఖ ఆదేశాలను బేఖాతర్

## చేసిన ఉపాధ్యాయునిపై చర్యలు తీసుకోవాలి

అక్రమంగా డిప్యూటేషన్ పై చండూరు మండలానికి వెళ్ళిన ఉపాధ్యాయురాలని వెనక్కి పంపించాలి నల్గొండ జిల్లా ప్రతినిధి/ ప్రజా గొంతుక న్యూస్: అక్టోబర్:13 నల్గొండ డిఈఓ కి వినతిపత్రం అందజేసిన ఎస్ఎఫ్ఐ నాయకులుతిరుమలగిరి: భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ నాగార్జున సాగర్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో తిరుమలగిరి మండలంలో కొన్ని అంశాలపై నల్గొండ జిల్లా డీఈవో కి వినతిపత్రం అందజేయడం జరిగినది అనంతరం ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకారపు నరేష్ ఖమ్మంపాటీ శంకర్ మాట్లాడుతూ ప్రభుత్వ టీచర్ల పదోన్నత్వత్తులు కల్పించి బదిలీలు చేసినప్పుడు అక్కడ ఖాళీ అయినా ప్లేస్ లో ఉపాధ్యాయులను సర్దుబాటు లో అల్వాల తండలో విద్యార్థులు లేకపోవడంతో మూసివేసిన పాఠశాలలో రెగ్యులర్ టీచర్ గా పని చేస్తున్న సైదిరెడ్డి బదిలీలలో ఖాళీ అయిన ఎల్లాపురం పాఠశాలకు డిప్యూటేషన్ విద్యాశాఖ అధికారులు ఆదేశాలు పంపిన ఆ పాఠశాలకి వెళ్ళకపోవడం దుర్మార్గంన్నారు ప్రభుత్వం నుండి వేతనం తీసుకుంటూ మారుమూల ప్రాంతానికి వెళ్లకపోవడం వల్ల పేద మధ్యతరగతి విద్యార్థులకి చదువులు దూరం చేస్తున్నారన్నారు అదేవిధంగా మండలంలో ఉపాధ్యాయుల కొరత ఉండంగా సుంకుశాల తండ నుండి ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఎలాంటి ఉత్తర్వులు లేకుండా ఉపాధ్యాయురాలు చండూరు మండలానికి అక్రమ డిప్యూటేషన్ పై వెళ్లిన ఇక్కడినుండే జీతం చేయడం అవినీతికి సహకరిస్తున్న విద్యాశాఖ అధికారులుగా కనపడుతుందన్నారు తక్షణమే వారి జీతభత్యాలు చేయకుండా వారిని వెనకకు తీసుకొచ్చే విధంగా విద్యాశాఖ అధికారులు కృషి చేయాలని కోరారు, మూసివేసిన నెల్లికలు పాఠశాలకు శాలిగౌరారం నుండి అక్రమంగా వచ్చిన ఒక ఉపాధ్యాయుడికి డిప్యూటేషన్ వేసి సుమారు నాలుగు నెలలు డ్యూటీ సర్టిఫికేట్ మంజూరు చేయడం ఏంటన్నారు ప్రభుత్వ బడులకు అభివృద్ధి పరుచుట కోసం విద్యాశాఖ అధికారులు వీటన్నిటిపై సమగ్ర విచారణ చేసి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు లేనియెడల ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు కార్యక్రమంలో నల్గొండ జిల్లా ఉపాధ్యక్షులు కోరే రమేష్ సహాయ కార్యదర్శి మారపాక కిరణ్ మహేష్ తదితరులు పాల్గొన్నారు

# బిఆర్ఎస్ పార్టీ మోసాల పార్టీ



మెదక్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హఫీజ్ మొల్సబ్ ప్రజాగొంతుక (మెదక్ ప్రతినిధి అక్టోబర్ 13) బిఆర్ఎస్ మోసాల పార్టీ అని మెదక్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హఫీజ్ మొల్సబ్ సోమవారం తన వ్యక్తిగత కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గడిచిన 10 ఏళ్లలో 2014 నుండి 2023 వరకు తెలంగాణ మిగులు బడ్జెట్ ఉన్న రాష్ట్రాన్ని 8 లక్షల కోట్ల అప్పు చేసిందని బిఆర్ఎస్ పార్టీ గత పది సంవత్సరాలలో ప్రజలకు అనేక రకాల హామీలు ఇచ్చిన మోసం చేసింది బిఆర్ఎస్ పార్టీ మొదటి మోసం దళిత సీఎం రెండవ మోసం డబల్ బెడ్ రూమ్ లు ఇల్లు ఇస్తామని చెప్పి ఐదు లక్షల 70 వేల ఇండ్లకు కేవలం 63000ఇండ్లు ఇచ్చి ప్రజలకు మోసం చేసిందన్నారు, రాష్ట్రం ఏర్పడగానే దళితులకు ముఖ్యమంత్రి పదవి ఇస్తానని చెప్పి ముఖ్యమంత్రి పదవి కేసీఆర్ గారే అలంకరించి దళితులందరికీ మోసం చేశారని ఆయన విమర్శించారు, దళిత బంధు 38వేల మందికి మాత్రమే ఇచ్చి మిగతా వారికి ఇవ్వలేదన్నారు, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి 3016 రూపాయలు చెప్పి ఇచ్చింది సున్నా మాత్రమే అని, ఇంటికో ఉద్యోగం అని, దళితులకు మూడెకరాల భూమి, మైనార్టీల రిజర్వేషన్ 12 శాతం అసెంబ్లీలో బిల్ పాస్ చేసి పార్లమెంటులోపెండింగ్ లో ఉందని మైనార్టీలను మోసం చేసిందని, మరియు కేజీ టు పీజీ వరకు ఉచిత విద్యను అందిస్తామని చెప్పి విద్యార్థులకు మోసం చేసిందన్నారు, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఒక్కొక్క హామీ నెరవేర్చుకుంటూ వెళ్తుంటే ఓర్వలేక టిఆర్ఎస్ పార్టీ వాళ్లు కాంగ్రెస్ పార్టీపై విమర్శలు చేస్తున్నారని ఆరోపించారు

## గ్యార్వి షరీఫ్ వేడుకల్లో పాల్గొన్న కార్పొరేటర్ రాగం

# నాగేందర్ యాదవ్



శేరిలింగంపల్లి ప్రతినిది అక్టోబర్ 13 (ప్రజాగొంతుక) : శేరిలింగంపల్లి డివిజన్ వెజిటేబుల్ మార్కెట్ లో గ్యార్వి షరీఫ్ వేడుకల సందర్భంగా మార్కెట్ కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ఈ సందర్భంగా కమిటీ వారు ముఖ్య అతిథులను శాలువాతో సత్కరించారు. ముస్లిం మత పెద్దలు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ మార్కెట్ అభివృద్ధికి కృషి చేస్తున్నామని త్వరలో శంకుస్థాపన కార్యక్రమాన్ని అందరి సమక్షంలో జరుపుకునే విధంగా కార్యాచరణ జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ప్రెసిడెంట్ వీరేశం గౌడ్, సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి, యూసుఫ్, అక్బర్, వైస్ ప్రెసిడెంట్ ఖాజా పాషా, అజామ్, అజీమ్, సల్మాన్, మోయస్, శ్రీనివాస్, రాజు, లాల, చిన్న, రవి, ప్రభాకర్ రెడ్డి, షరీఫ్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టిఐ రక్షక్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా

# రాపోలు లింగస్వామి నియామకం



సమాచార హక్కు చట్టంపై అవగాహన కల్పిస్తామని వ్యాఖ్య చౌటుప్పల్ : (ప్రజా గోంతుక న్యూస్) ఆర్టిఐ(సమాచార హక్కు) చట్టంపై అవగాహన పెంచేందుకు పనిచేస్తున్న ఆర్టిఐ రక్షక్ సంస్థ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా రాపోలు లింగస్వామిని నియమించినట్లు ఆ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షు డు ఆర్టిఐ సతీష్ తెలిపారు ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ లింగస్వామి చట్టంపై మంచి అవగాహన కలిగిన వ్యక్తి రాష్ట్రవ్యాప్తంగా కమిటీల ఏర్పాటు సభ్యుల సమన్వయ బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తారని విశ్వాసం ఉందని తెలిపారు నూతన బాధ్యత స్వీకరించిన రాపోలు లింగస్వామి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ 2005లో అమల్లోకి వచ్చిన ఆర్టీఐ చట్టం పారదర్శక పాలన పునాది అయితే చాలాచోట్ల అధికారులు ఈ చట్టాన్ని పక్కగా అమలు చేయడం లో నిర్లక్ష్యం చేస్తున్నారు సమాచారాన్ని ఇవ్వడం ఆలస్యం తప్పుడు కారణాలతో తిరస్కరణలు వస్తున్నాయి ఇది ప్రజల్లో నిస్పృహ కలిగిస్తుందన్నారు ప్రజలందరికీ ఆర్.టి.ఐ చట్టంపై సరియైన అవగాహన కలిగేలా సం స్థ తరపున కార్యకర్తలతో కలసి రాష్ట్రవ్యాప్తంగా ప్రచారం చేపడతాం ప్రజలకు తమ హక్కులపై ప్రశ్నించాలి అధికార వ్యవస్థపై భయపడకుండా సమాచారం అడిగే స్థితికి రావాలని కోరారు అలాగనే నా నియమకానికి సహకరించిన ఆర్టిఐ రక్షక వ్యవస్థాపక అధ్యక్షుడు ఆర్టిఐసతీష్ గారికి మరియు ఆర్టిఐ రక్షక సంస్థ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు



# జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఇస్రో క్విజ్ ఫలితాల విడుదల

ప్రజాగొంతుక. న్యూస్ ప్రతినిధి. కామారెడ్డి. కరుణాకర్. భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) ఆధ్వర్యంలో విద్యార్థుల్లో శాస్త్రీయ ద ృక్పథం పెంపొందించేందుకు నిర్వహించిన ఇస్రో క్విజ్ పోటీ ఫలితాలను ఈరోజు జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వన్ సోమవారం విడుదల చేశారు. ఈ పోటీ ఈ నెల 8వ తేదీన స్థానిక వశిష్ట డిగ్రీ కళాశాలలో నిర్వహించబడింది. ఇందులో కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా వివిధ యాజమాన్య పాఠశాలల నుండి పదో తరగతి చదువుతున్న బాలికలు సుమారు 235 మంది విద్యార్థులు ఈ క్విజ్ లో పాల్గొన్నారుఫలితాల విడుదల కార్యక్రమంలో జిల్లా విద్యా అధికారి ఎస్ .రాజు, జిల్లా సైన్స్ అధికారి సిద్ధరాం రెడ్డి పాల్గొన్నారుఈ సందరరేగా కలెక్టర్ ఆసీస్ సాంగ్వన్ మాట్లాడుతూ ం విద్యార్థులు శాస్త్ర సాంకేతిక రంగంలో ఆసక్తి కనబరచడం అభినందనీయం అని, ఇస్రో క్విజ్ వంటి కార్యక్రమాలు వారి విజ్ఞాన పరిధిని విస్తరించి, భవిష్యత్‌లో శాస్త్రవేత్తలుగా ఎదగడానికి మార్గం చూపుతాయి అని, ఇందులో ఎంపిక చేయబడిన విద్యార్థినులను ఇస్రో సందర్శనార్థం తీసుకెళ్లడం జరుగుతుందని పేర్కొన్నారు.

# మొక్కజొన్న ధాన్యం బస్తాల చోరీ. రంగంలోకి దిగి దొంగలను పట్టుకున్న ఎస్.ఐ షేక్ మహబూబ్.

(ప్రజాగొంతుక.రిపోర్టర్.బాలకృష్?) అక్టోబర్:16:: దూళ్మిట్ట న్యూస్:: రాత్రికి రాత్రే రోడ్డు పై ఆరబోసిన మొక్కజొన్న ధాన్యం బస్తాలు దొంగలించిన గుర్తు తెలియని వ్యక్తులు, రంగంలోకి దిగి దొంగలను పట్టుకున్న మద్దూరు పోలీసులు, ఈ సంఘటన దూళ్మిట్ట మండలం, కుటిగల్ గ్రామంలో సోమవారం చోటు చేసుకుంది. ఈ ఘటనపై ఎస్సై షేక్ మహబూబ్ తెలిపిన వివరాల ప్రకారం. కుటిగల్ గ్రామానికి చెందిన అల్ల కొమురయ్య అనే రైతు తన వ్యవసాయ భూమిలో పండించినటువంటి మొక్కజొన్న ధాన్యాన్ని గ్రామ శివారులో గల తూటాల మర్రిచెట్టు దగ్గరలో జనిగల వాగు బ్రిడ్జి పైన ఆరబోయగా, అట్టి దాన్యాన్ని రాత్రికి రాత్రే ఎవరో గుర్తుతెలియని వ్యక్తులు దొంగలించారన్నట్లు మద్దూరు పోలీస్ స్టేషన్లో ఉదయం దరఖాస్తు ఇవ్వగా వెంటనే పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించగా,ఎస్సై షేక్ మహబూబ్ తన తోటి సిబ్బంది బ్లూ కోల్ట్స్ పోలీసు కానిస్టేబుల్స్ దిలీప్ మరియు ఆంజనేయులతో కలిసి మద్దూరు మండలం, గాగిల్లాపుర్ గ్రామ శివారులో రోడ్డుపై వారు వాహనాలను పరిశీలిస్తున్న సమయంలో, అదే క్రమాన వస్తున్నటువంటి ప్యాసింజర్ ఆటోను ఆపి తనిఖీ చేశారు. అందులో మొక్కజొన్న ధాన్యం నింపిన బస్తాలు ఉండగా, ఆటోలో ఉన్నటువంటి ముగ్గురు వ్యక్తులు అనుమానస్పదంతో ఉండడంతో, వారిని విచారించి ఆరా తీయగా, వారి పేర్లు గంటల శంకర్, పండుగ సతీష్, బడుగు సంపత్, అని వారు తెలియజేశారని, కుటిగల్ గ్రామ శివారులో ఉన్నటువంటి బ్రిడ్జి వద్ద ఆరబోసిన మొక్కజొన్న దాన్యపు బస్తాలను దొంగలించింది తామేనని, చేసిన నేరాన్ని ఒప్పుకోగా వారిని అదుపులోకి తీసుకొని రిమాండ్ చేసి కోర్టుకి పంపినట్లు ఎస్సై షేక్ మహబూబ్ తెలియజేశారు.






# కామారెడ్డి జిల్లా లో మద్యం దుకాణాలకు 106.దరఖాస్థులు వచ్చాయి ఎక్సైజ్. సూపర్డెంట్ వెల్లడి

ప్రజాగొంతుక. న్యూస్. ప్రతినిధి కామారెడ్డి. కరుణాకర్ ఈ రోజు వరకు అనగా (13.10.2025), మద్యం షాప్ ల దారాఖాస్తుల ప్రక్రియ 2025-2027 సంవత్సరానికి మద్యం దుకాణాలకు మొత్తం (106) దరఖాస్తులు రావడం జరిగింది.కామారెడ్డి స్టేషన్ ఫరిది లో మొత్తం 15వైన్ షాప్లకు గాను 45దరఖాస్తులు వచ్చాయి.దోమకొండ స్టేషన్ పరిధిలో మొత్తం8 వైన్ షాప్లకు 25దరఖాస్తులు వచ్చాయి.ఎల్లారెడ్డి స్టేషన్ పరిధిలో మొత్తం 07 వైన్ షాప్లకు 19దరఖాస్తులు వచ్చాయి.బాన్సువాడ స్టేషన్ పరిధిలో మొత్తం 09వైన్ షాప్లకు గాను 43దరఖాస్తులు వచ్చాయి.బీచుకుందా స్టేషన్ పరిధిలో మొత్తం 10వైన్ షాప్లకు గాను 34దరఖాస్తులు వచ్చాయి.ఈ రోజు వరకు కామారెడ్డి జిల్లాలో 49వైన్ షాప్ లకు 166దరఖాస్తులు వచ్చాయిబి.హనుమంత రావు జిల్లా ఎక్సైజ్ సూపరింటేడెంట్, కామారెడ్డి

# పిఎం సూర్య ఘర్ యోజన పథకం ఒక వరం లాంటిది



శివ సాయి మార్కెటింగ్ ఏజెన్సీస్ మేనేజింగ్ డైరెక్టర్ బుద్ధ శ్రీనివాస్ గుప్తాప్రజా గొంతుక న్యూస్, (అక్టోబర్ 13) సూర్యాపేట:నెలకు 2000 నుంచి 3000 కరెంట్ బిల్లు కడుతున్న వారు, నెలకు 300 యూనిట్ ల కంటె ఎక్కువగా విద్యుత్ వాడుతున్న వారి కోసం ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన అనే ఒక అదుతేమైన పథకాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిందని, శివసాయి మార్కెటింగ్ ఏజన్సి మేనేజింగ్ డైరెక్టర్ బుద్ద శ్రీనివాస్ గుప్తా అన్నారు. సోమవారం ఆయన తన కార్యాలయం లో మాట్లాడుతూ ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన ద్వారా ప్రతి ఒక్కరూ సోలార్ పవర్ కు మారవచ్చని తెలిపారు. సోలార్ పవర్ ద్వారా అధికంగా వచ్చే కరెంట్ బిల్లును జీరో చేసుకోవచ్చని, ఇందుకు కావాల్సిందల్లా ఒక సోలార్ ప్యానల్ ని ప్రజలు ఇంటి మీద అమర్చుకోవడమేనని శ్రీనివాస్ గుప్త చెప్పారు. ఇందుకు 2,10,000/- వరకు ఖర్చు అవుతుందని, దీనిలో 78,000/- కేంద్ర ప్రభుత్వం సబ్సిడీ ఇస్తుందని ఆయన అన్నారు. బ్యాంకు రుణాన్ని నెల నెల వాయిదాల ద్వారా చెల్లించవచ్చని చెప్పారు. మధ్య తరగతి ప్రజలకు పిఎం సూర్య ఘర్ యోజన పథకం చాలా ప్రయోజనకరంగా వుంటుందని అన్నారు. శివసాయి మార్కెటింగ్ ఏజన్సి ద్వారా ఇప్పటికే చాలామంది సోలార్ ప్యానల్ ను ఏర్పాటు చేసుకున్నారని, తద్వారా అధిక కరెంటు బిల్లుల నుండి విముక్తి పొందారని అన్నారు. సోలార్ ప్యానెల్ ఏర్పాటు చేసిన తరువాత సౌరశక్తిని విద్యుత్ శక్తిగా వాడుకోవచ్చని, తద్వారా ఇంట్లో ఏసీలు వాషింగ్ మిషన్ , టీవీ రిఫ్రిజిరేటర్ ఇంకా లైట్లు ఫ్యాన్లు ఏదైనా సరే రెండు కిలో వాట్స్ నుంచి మూడు కిలో వాట్స్ వరకు కూడా విద్యుత్ శక్తి అందుబాటులోకి వస్తుందని, ఇందుకు నెలనెల కరెంటు బిల్లు కట్టవలసిన బాధ తప్పుతుందని చెప్పారు. ఈ సోలార్ ప్యానల్ 30 సంవత్సరాలు వరకు పనిచేస్తాయని, ఇవి టాటా కంపెనీ వారు తయారు చేసిన నాణ్యత గల సోలార్ ప్యానల్ తమ సంస్థ ద్వారా ఇస్తామని ఆయన అన్నారు



## కల్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ



శేరిలింగంపల్లి ప్రతినిది, అక్టోబర్ 13 (ప్రజాగొంతుక) : శేరిలింగంపల్లి మండలం పరిధిలోని కొండాపూర్, గచ్చిబౌలి, శేరిలింగంపల్లి, మాదాపూర్, మియాపూర్, హఫీజ్పేట్,చందానగర్, భారతి నగర్ డివిజన్ లలోని పలువురికి కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకం ద్వారా మంజూరైన 186 మంది లబ్ధిదారులకు 1,86,21,576/- ఒక కోటి ఎనభై ఆరు లక్షల ఇరవై ఒక వేల ఐదు వందల డెబ్బై ఆరు రూపాయల ఆర్థిక సహాయాన్ని లబ్ధిదారులకు మియాపూర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో చెక్కులను కార్పొరేటర్లు రాగం నాగేందర్ యాదవ్, ఉప్పలపాటి శ్రీకాంత్ లతో కలిసి ఎమ్మెల్యే గాంధీ అందజేశారు. ఈ సందర్భంగా పీఏసీ చైర్మన్ గాంధీ మాట్లాడుతూ పేదల సంక్షేమమే ధ్యేయంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని ముఖ్యమంత్రి పేదల పక్షపాతి అని, పేదింటి ఆడబిడ్డకు పెద్దన్న లాగా నిలుస్తున్నారని అన్నారు. మానవతా దృక్పథంతో కల్యాణ లక్ష్మి షాది ముబారక్ పథకం ప్రవేశపెట్టడం జరిగిందని, అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని, పేదింటి వారి ఇండ్లలో సంతోషంగా ఆడ పిల్లల పెండ్లి జరగాలని సదుద్దేశంతో కల్యాణ లక్ష్మి షాది ముబారక్ పథకం ఎంతగానో ఉపయోగపడుతుంది అని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి, రెవెన్యూ సిబ్బంది, నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





# క్రమశిక్షణ పార్టీ నిబద్ధతకు ప్రతిఫలం

షాద్ నగర్.ప్రజా గొంతుకఎల్బీనగర్‌లో జరిగిన బహుజన్ సమాజ్ పార్టీ రంగారెడ్డి జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశంలో దొడ్డి శ్రీనివాస్‌ను జిల్లా అధ్యక్షుడిగా రాష్ట్ర అధ్యక్షులు ఇబ్ర%శీ% శేఖర్ నియమించారు. దశాబ్దానికి పైగా ఒకే పార్టీ, ఒకే సిద్ధాంతం, ఒకే నాయకత్వంలో నిలిచిన ఆయన క్రమశిక్షణ, పార్టీ పట్ల నిబద్ధతను దృష్టిలో ఉంచుకుని ఈ పదవి వరించింది. ఫరూక్‌నగర్ మండలం వెల్జర్ల గ్రామానికి చెందిన న్యాయవాది దొడ్డి శ్రీనివాస్ గతంలో షాద్‌నగర్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శిగా, రెండు పర్యాయాలు అధ్యక్షునిగా, అసెంబ్లీ ఇన్‌చార్జిగా, జిల్లా ప్రధాన కార్యదర్శిగా, జిల్లా ఇన్‌చార్జిగా సేవలందించారు. బీఎస్పీ తెలంగాణ రాష్ట్ర నూతన అధ్యక్షుడు ఇబ్ర%శీ% శేఖర్‌కు విశ్వసనీయ నేతగా గుర్తింపు పొందిన శ్రీనివాస్, బహుజన సమాజానికి స్వరంగా, సామాజిక న్యాయ పోరాట యోధుడిగా గుర్తింపు పొందారు. ప్రజల సమస్యలపై నిస్సంకోచంగా స్పందిస్తూ, అణగారిన వర్గాల (ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలు, అగ్రకుల పేదలు) హక్కుల కోసం నిరంతరం పోరాడుతున్న శ్రీనివాస్ ప్రజల్లో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. ఆయనలోని పట్టుదల, ప్రజాసేవా తపనను గుర్తించిన రాష్ట్ర అధ్యక్షులు ఇబ్ర%శీ% శేఖర్ రంగారెడ్డి జిల్లా అధ్యక్ష పదవిని అప్పగించడం గర్వకారణంగా పార్టీ నాయకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా షాద్‌నగర్ నియోజకవర్గ బహుజన్ సమాజ్ పార్టీ నాయకులు నూతన జిల్లా అధ్యక్షుడు దొడ్డి శ్రీనివాస్‌ను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్‌చార్జి గుండె నర్సింలు, అసెంబ్లీ అధ్యక్షులు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి తుప్పరి కుమార్, కార్యదర్శి కొండేటి మహేందర్, కోశాధికారి గాదపాక మోజస్, ఫరూక్‌నగర్ మండల అధ్యక్షులు శివగల ఆంజనేయులు, షాద్‌నగర్ మున్సిపాలిటీ అధ్యక్షులు నీరటి రాజు, ఉపాధ్యక్షులు కోస్గి రాజు, నాయకులు పెద్దింటి మహేష్, శరత్ కుమార్, మిద్దె వెంకటేష్, మొగిలిగిద్ద జయప్రకాశ్, బీసీ నాయకులు అయ్యప్ప, నందిగామ మండల నాయకులు నర్సింలు, తుప్పరి రమేష్, ఉపాధ్యాయులు జాంగారి శరత్ కుమార్, తుప్పరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 25 న హుజూర్ నగర్ లో పెద్ద ఎత్తున జాబ్ మేళా .



ప్రజా గొంతుక న్యూస్ హుజూర్ నగర్ సమాజంలో నిరుద్యోగ సమస్య తీవ్రంగా ఉందని, యువత ఉన్నత చదువులు చదువుకొని ఎలాంటి ఉద్యోగం లభించక నిరుద్యోగంతో కుటుంబాలు ఇబ్బంది పడుతున్నాయని, అందుకే ఉమ్మడి నల్గొండ జిల్లాలోని నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేందుకు ఈనెల 25న హుజూర్ నగర్ పట్టణంలోని పెర్ల్ ఇన్ఫినిటీ ఇంటర్నేషనల్ స్కూల్ లో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు
రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డిపేర్కొన్నాం సోమవారం ఆయన హుజూర్ నగర్ లోని తన క్యాంపు కార్యాలయంలో ఈ నెల 25 న నిర్వహించే జాబ్ మేళా ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. సింగరేణి కంపెనీ,పరిశ్రమల శాఖ సంయుక్తంగా నిర్వహిస్తున్న ఈ జాబ్ మేళా లో ఐటి,సేవా,నిర్మాణ, వాణిజ్య, ఫార్మారంగలకు చెందిన 150 కంపెనీలు హాజరుకానుండగా ,సుమారు 3000 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. 2018 నుండి పది,ఇంటర్, డిగ్రీ,ఇంజనీరింగ్, ఫార్మసీ, ఎంబీఏ లలో ఉత్తీర్ణత సాధించిన వారు ,అలాగే 2026 లో ఉత్తీర్ణత సాధించబోయే వారికి ఈ జాబ్ మేళాలో పాల్గొనేందుకు అర్హత ఉంటుందని తెలిపారు. ఈ అవకాశాన్ని ఉమ్మడి నల్గొండ జిల్లా నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకొవాలని మంత్రి కోరారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలోని పరిశ్రమల ప్రతినిధులు ఈ జాబ్ మేళాకు హాజరై వారికి కావలసిన ఉద్యోగులను ఎంపిక చేసుకోవాలని కోరారు జాబ్ మేళా కు హాజరయ్యే నిరుద్యోగ అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని,అలాగే స్థానికులతో ఒక కమిటీ ఏర్పాటు చేయాలని, స్వర్ణ వేదిక ఫంక్షన్ హాల్ లో మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయాలని మంత్రి నిర్వాహకులకు సూచించారు. డీట్ (డి ఈ ఈ టి – డిజిటల్ ఎంప్లాయ్ మెంట్ ఎక్సేంజ్ ఆఫ్ తెలంగాణ ) ప్రతినిధి వంశీ మాట్లాడుతూ మంగళ వారం జాబ్ మేళా పోస్టర్ ను రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి ద్వారా ఆవిష్కరించి క్యూ ఆర్ కోడ్ ద్వారా నిరుద్యోగ యువత రిజిస్ట్రేషన్ చేసుకునే విధంగా ఏర్పాట్లు చేస్తామని, అభ్యర్థులకు ముందుగానే ఏ కంపెనీకి అర్హత ఉందో తెలిపే విధంగా హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసి అవగాహన కల్పిస్తామని, 3 నుంచి 5 కంపెనీల ఇంటర్వ్యూలకు హాజరయ్యేవిధంగా ఏర్పాట్లు చేస్తామని తెలిపారు. అభ్యర్థులు కనీస వివరాలతో కూడిన రేజ్యూమ్ లను 5 జిరాక్స్ కాఫీలను తీసుకొని జబ్ మేళా కు రావాలని, ఒరిజినల్ సర్టిఫికెట్స్ అవసరం లేదని స్పష్టం చేశారు. అంతకుముందు పెర్ల్ ఇన్ఫినిటీ ఇంటర్ నేషనల్ స్కూల్ ను అధికారులతో కలిసి మంత్రి పరిశీలించారు. ఈ సమీక్షా సమావేశానికి హుజూర్ నగర్ ఆర్డీఓ శ్రీనివాసులు, సింగరేణి కంపెనీ ప్రతినిధులు శ్రీకాంత్, చందర్, జిల్లా ఉపాధి కల్పన అధికారి శంకర్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి,అధికారులు తదితరులు హాజరయ్యారు.

# కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యానికి మద్దతు ధర



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం జనగామ జిల్లా ,బచ్చన్నపేట మండలంలోని పోచన్నపేట, నారాయణపురం, బసిరెడ్డిపల్లి, కొడువటూరు గ్రామాలలో ఐకెపి వడ్ల కొనుగోలు సెంటర్లను బచ్చన్నపేట,మండల



ఏపిఎం రవి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ మండలంలోని రైతులందరూ ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరకు ఏ గ్రేడ్ వరి ధాన్యం, 2389, బి గ్రేడ్ వరి ధాన్యం, 2369, రూపాయలు, ఐకెపి సెంటర్లలోనే ధాన్యాన్ని విక్రయించాలని, దళారుల చేతిలో రైతులు మోసపోకూడదని, బచ్చన్నపేట మండలంలోని ఐకెపి సెంటర్లలో, ఎక్కడ ఎలాంటి సమస్య లేకుండా వరి ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతులకు డబ్బులు చెల్లిస్తామని సన్న వరి ధాన్యానికి బోనస్ కూడా వర్తిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో, సీసీ జిల్లా అధికారి ఎన్ ,సదానంద్, సిసి నరసింహులు, యాదగిరి, మండల సమైక్య అధ్యక్షులు స్వప్న, వివో ఏ గంగం వాని, కమల, ఇందిరా గ్రామ ఐక్య సంఘం అధ్యక్షులు గద్ద సుధారాణి, సీఏ మాధవి, కార్యదర్శి,గౌర్రె జయ, వివో ఏ కమిటీ మెంబర్ నవనీత, సంధ్య ,ఎల్లమ్మ, మహిళా సంఘం అధ్యక్షురాలు కల్పన, సంధ్య, రజిత, పద్మ, చంద్రవ్వ, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# దొడ్డు వడ్లకు బోనస్ ఇవ్వాలి

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే..





ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం బచ్చన్నపేట మండలంలో బచ్చన్నపేట ఐకేపీ సెంటర్, తమ్మడపల్లి గ్రామంలో పిఏసిఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాలను జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ప్రారంభించారు. ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డిమాట్లాడుతూనీటియాజమాన్యంపద్ధతులనుప్రభుత్వంపట్టించుకోవడం లేదు. దయచేసి చెరువులను నింపండి. వాటినికొనసాగించండిఅన్నారు. అలా చేస్తే మనకు రెండు పంటలు కూడా బ్రహ్మాండంగా పడతాయి. 2023 వరకు ఎలా అధిక దిగుబడులు వచ్చాయో, మళ్లీ ఆ స్థాయిలో పండించాలంటే రైతులకు 24 గంటల కరెంట్ ఇవ్వాలి అని సూచించారు. సన్న వడ్ల బోనస్ వెంటనే ఇవ్వాలి, అలాగే దొడ్డు వడ్లకు కూడా బోనస్ ఇవ్వాలి, అని డిమాండ్ చేశారు. అలాగే ఐకేపీ సెంటర్లలో రైతులకు అధికారులు పూర్తి సహకారం అందించాలని,తరుగు ఎక్కువగా తీయకూడదని,వడ్లు మెచ్యూర్‌గా ఉంటే ఒక్కరోజులోనే తరలించేలా చూడాలని అధికారులును సూచించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బొడిగం చంద్రారెడ్డి, రైతు బంధు సమితి జిల్లా మాజీ అధ్యక్షుడు ఇర్రి రమణారెడ్డి, సర్పంచుల ఫోరం మండల మాజీ అధ్యక్షుడు గంగం సతీష్ రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ పులిగిల్ల పూర్ణచందర్, పిఏసిఎస్ వైస్ చైర్మన్ రాధా, మాజీ సర్పంచ్ వడ్డేపల్లి మల్లారెడ్డి, శివకుమార్ గౌడ్, సీఈవో బాలస్వామి, అజీమ్, తమ్మడపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు కంసాని సిద్ధారెడ్డి, షబ్బీర్, జావీద్, గంధ మల్ల నరేందర్, సోషల్ మీడియా కన్వీనర్ కర్ణాకర్ రెడ్డి, చింతల వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల కు ఇసుక సకాలంలో అందించేలా చూడాలి..

ప్రజాగ్గొంతుక//నర్సాపూర్//అక్టోబర్13//ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఆర్థిక భారాన్ని తగ్గించేందుకు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు



టీజీఎండీసీ ఆధ్వర్యంలో నర్సాపూర్ మండలం మార్కెట్ కమిటీ వద్ద ఏర్పాటు చేసిన ఇసుక బజార్ను సోమవారం మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకుంటున్న లబ్ధిదారులకు ఉచితంగా ఇసుకను అందించడం జరుగుతుందన్నారు. నల్గొండ ప్రాంతం నుంచి ఇసుకను ఇక్కడికి తరలించడం జరుగుతుందని లబ్ధిదారులు కేవలం ఒక్క మెట్రిక్ టన్ను ఇసుకకు రవాణా చార్జి కింద 1200 చెల్లించి గ్రామ కార్యదర్శి ద్వారా టోకెన్ తీసుకొని వస్తే ఇసుకను ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇసుక మాఫియాను తొలగించాలన్నదే ప్రభుత్వ ధ్యేయమని ఆయన తెలిపారు. మెదక్ జిల్లాకు 9వేల పైచిలుకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయ్యాయని ప్రస్తుతం వివిధ దశలలో ఇండ్ల నిర్మాణ పనులు జరుగుతున్నాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ ఆర్డీవో మహిపాల్ రెడ్డి,తాసిల్దార్ శ్రీనివాస్,టిఎస్ ఎండిసి అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఓదెల ఉపాధ్యాయుడికి ప్రపంచ రికార్డు గౌరవం




ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశంఓదెల మండలం మడక గ్రామానికి చెందిన చిత్రకళ ఉపాధ్యాయుడు ఆడెపు రజనీకాంత్ మరోసారి ప్రతిభ చాటారు. ఆయన క్రెడెన్స్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డులో స్థానం సంపాదించారు. 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని పెన్సిల్ గ్రాఫైట్‌పై కేవలం 0.4 మిల్లీమీటర్ల ఎత్తు, 0.2 మిల్లీమీటర్ల వెడల్పుతో ప్రపంచంలోనే అతి చిన్న భారత జాతీయ పతాకాన్ని సుమారు గంటపాటు కష్టపడి తయారు చేశారు. ఈ అసాధారణ కృషిని గుర్తించిన ముంబై ప్రధాన కార్యాలయం గల క్రెడెన్స్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ ప్రతినిధులు వికాస్ బొండవే, పునీత్ మాదన్‌లు ఈమెయిల్ ద్వారా సమాచారం అందజేశారు. ఇదే తొలి సారి కాదుబీ రజనీకాంత్ ఇప్పటికే తెలంగాణ బుక్ ఆఫ్ రికార్డ్స్, తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్‌తో పాటు రెండు స్టేట్ రికార్డులు, అంతర్జాతీయ స్థాయి జాతీయ అవార్డులను కూడా అందుకున్నారు. ఆయన ఈ విజయంతో మడక గ్రామం, ఓదెల మండలానికి కీర్తి తీసుకొచ్చారు.